

జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం వాయిదా

సెప్టెంబర్ 17న నిర్వహణ: కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో ఈ నెల 20వ తేదీన నిర్వహించాల్సిన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని వచ్చే నెల 17వ తేదీకి వాయిదా వేసినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. మాప్అప్ దినం సెప్టెంబర్ 25కు మార్చినట్లు పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏడాదిలో రెండుసార్లు నిర్వహిస్తున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం సందర్భంగా అన్ని అంగన్వాడీ కేంద్రాలు, విద్యా సంస్థల్లో ఉన్న 1-19 వయస్సు గల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు వేయడం ద్వారా నులిపురుగుల నిర్మూలన చేపడతామన్నారు. ఈ దశలో జిల్లావ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, ఇతర కళాశాలల్లో ఉన్న చిన్నారులకు ఈ మాత్రలు అందజేస్తారని తెలిపారు.

ఉక్కపోత.. జ్వరాలు..!

వేసవిని తలపిస్తున్న ఎండలు

వాతావరణ మార్పులతో జ్వరాల విజృంభణ

డెంగీ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలతో జనం అవస్థలు

ప్రయివేటు ఆసుపత్రుల దోపిడీతో ప్రజలు విలవిల

డెంగీ పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తూ దోపిడీ



ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఒకపక్క ఉక్కపోత, మరోపక్క జ్వరాలతో రెండు జిల్లాల ప్రజలు విలవిల్లాడుతున్నారు. వేసవిని తలపిస్తూ ఎండలు, అంతకు మించి ఉక్కపోతతో జనం అనారోగ్యం బారిన పడుతున్నారు. ఉదయం 11 గంటలకే బయట తిరగలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఇళ్లలో ఉన్నా వేడికి తట్టుకోలేని పరిస్థితి ఉంది. ఫ్యాన్ల గాలి సైతం వేడిగా ఉండటంతో జనం అల్లాడిపోతున్నారు. ఎసి, కూలర్ సదుపాయం ఉన్నవారు గంటల తరబడి అక్కడే సేద తీరుతున్నారు. వాతావరణంలో మార్పులతో జిల్లాలో జ్వరాలు విజృంభిస్తున్నాయి. డెంగీ, మలేరియా, టైపాయిడ్ జ్వరాలతో జనం విలవిల్లాడుతున్నారు. ప్రతి ఇంట్లోనూ ఒకరిద్దరు జ్వర పీడితులుగా ఉన్నారు. ఆసుపత్రులన్నీ జ్వర బాధితులతో కిటకిటలాడుతున్నాయి. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకూ ఏలూరు జిల్లావ్యాప్తంగా 157 డెంగీ కేసులు నమోదవ్వగా అత్యధికంగా జులై, ఆగస్టు నెలలోనే ఉన్నాయి. ఏలూరు పట్టణంలో 17 వరకూ డెంగీ కేసులు నమోదయ్యాయి. మలేరియా జ్వరాలు ఈ ఏడాదిలో ఇప్పటి వరకూ 56 కేసులు నమోదయ్యాయి. టైఫాయిడ్ జ్వరాలైతే 1600కుపైగా నమోదైనట్లు లెక్కలు చెబుతున్నాయి. గడిచిన రెండు నెలల్లోనే జ్వరాల విజృంభణ ఎక్కువగా ఉంది. వాతావరణంలో నెలకొన్న పరిస్థితులు జ్వరాల పెరుగుదలకు కారణంగా చెబుతున్నారు. ఏలూరు సర్వజన ఆసుపత్రికి రోజువారీగా జ్వరాలతో వచ్చే రోగులు 50 మంది వరకూ ఉండగా ప్రస్తుతం 200 మందికిపైగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రయివేటు ఆసుపత్రుల్లోనూ జ్వర బాధితుల సంఖ్య రోజుకు 50 మంది వరకూ ఉంటున్నట్లు చెబుతున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రుల్లోనూ, ఆర్ఎంపిల వద్ద సైతం జ్వర బాధితులు బారులు తీరుతున్న పరిస్థితి ఉంది.

ప్రయివేటు ఆసుపత్రుల దోపిడీతో జనం విలవిల

జ్వర బాధితుల వద్ద ప్రయివేటు ఆసుపత్రులు భారీగా దోచేస్తున్న పరిస్థితి ఉంది. నిబంధనల ప్రకారం ఏలూరు జిల్లాలో డెంగీ నిర్ధారణకు ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు ప్రభుత్వాసుపత్రుల్లో మాత్రం నిర్ధారణ పరీక్షలు ఉన్నాయి. అయితే ప్రయివేటు ల్యాబ్ల్లో పరీక్షలు చేసి డెంగీ ఉన్నట్లు చెప్పి రోగులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇదే అదునుగా పెద్దఎత్తున జేబులు గుల్ల చేస్తున్నారు. సాధారణ జ్వరానికి సైతం టెస్టులు, మందులు పేరుతో కనీసంగా రూ.ఐదు వేలు గుంజుతున్నారు. డెంగీ అంటూ భయపెట్టి రూ.30 వేల నుంచి రూ.40 వేలు వరకూ పిండేస్తున్నారు. దీంతో సామాన్య ప్రజానీకం అప్పు తెచ్చి ఆరోగ్యం కోసం ఖర్చు చేస్తున్నారు. జ్వరాలతో ప్రతి కుటుంబం ఆర్థికంగా నలిగిపోతోంది. వైద్యఆరోగ్యశాఖ అధికారులు ఆర్ఎంపి, పిఎంపిలకు హెచ్చరికలు జారీ చేయడం తప్ప ప్రయివేటు ఆసుపత్రుల్లో దోపిడీపై మాత్రం నోరు విప్పడం లేదు. డెంగీ జ్వరాలపై సరైన అవగాహనా కార్యక్రమాలు చేపట్టకపోవడం కారణంగానే రోగులను ప్రయివేటు ఆసుపత్రులు మోసగిస్తున్నాయనే చర్చ సాగుతోంది. డెంగీ పరీక్షలపై జనాలకు అవగాహన కల్పించాల్సిన పరిస్థితి ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రభుత్వాసుపత్రుల్లోనూ వైద్య సదుపాయాలు మరింత పెంచాలని అంతా కోరుతున్నారు. అంతేకాకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి జ్వరాలపై డ్రైవ్ నిర్వహిస్తేనే ప్రజలకు మేలు జరిగే అవకాశం ఉంది.

మౌలిక సదుపాయాలు కల్పించండి

తాళ్లకోడు కాలనీవాసుల వినతి

ప్రజాశక్తి - ఆకివీడు

తమ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆకివీడు నగర పంచాయతీ పరిధిలోని తాళ్లకోడు కాలనీవాసులు డిఆర్ఒను కోరారు. కాలనీవాసులు సోమవారం పట్టణ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్లో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో ఈ మేరకు డిఆర్ఒ ఉదయభాస్కర్రావుకు వినతిపత్రం అందజేశారు. నగర పంచాయతీ అధికారులు కాలనీలో సమస్యల పరిష్కారంపై నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారని వాపోయారు. తమను ఎవరూ పట్టించుకోవడంలేదని, తమగోడు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు, తాగునీరు, డ్రెయినేజీ వ్యవస్థలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, దీనికితోడు పారిశుధ్య సమస్య ఎదురవుతోందన్నారు. దీనిపై స్పందించిన డిఆర్ఒ నగర పంచాయతీ కమిషనర్ కృష్ణమోహన్కు ఫోన్ చేసి మాట్లాడారు. తక్షణమే కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించేలా ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయాలని సూచించారు. తాళ్లకోడు కాలనీలో రేషన్ వాహనాల ద్వారా రేషన్ సరఫరా చేయాలని ఆదేశించారు. పారిశుధ్య కార్మికులను అదనంగా నియమించి ప్రతిరోజూ తాళ్లకోడులో శానిటైజ్ చేయాలని, పారిశుధ్య సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పట్టణ పౌర సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ ఎం.వైకుంఠరావు, ఆకివీడు పట్టణ కన్వీనర్ బివి.వర్మ, నాయకులు కె.తవిటినాయుడు, బాధితులు డి.నీలాద్రి, పైడమ్మ, భారతి, పెచ్చెట్టి గంగ, బెన్నాబత్తుల నాగు తదితరులు పాల్గొన్నారు

విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేయాలి

జిల్లా అధికారులకు కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాకు సంబంధించి 2047 నాటికి వికసిత్ ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ప్రణాళిక (విజన్ డాక్యుమెంట్) సిద్ధం చేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో భవిష్య ప్రణాళిక సిద్ధం చేయడంలో భాగంగా వివిధ శాఖల జిల్లా అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే ఐదు సంవత్సరాలకు (2024-29) బలాలు, సంభావ్య ప్రాంతాలు, వృద్ధి ఇంజిన్లు, అభివృద్ధి చెందుతున్న రంగాలను స్పష్టంగా గుర్తిస్తూ ఒక దృక్కోణ జిల్లా ప్రణాళికను కలిగి ఉండాలన్నారు. ఏటా 15 శాతం వృద్ధిరేటు జిఆర్ సాధించాలనే ప్రాథమిక లక్ష్యంతో ప్రతిజిల్లా ఇలాంటి విజన్ ప్లాన్లను సిద్ధం చేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికా విభాగం నీతి ఆయోగ్ మద్దతుతో ఈ పత్రాన్ని సిద్ధం చేస్తోందన్నారు. ఇదే తరహాలో జిల్లాస్థాయిలో జిల్లా విజన్ డాక్యుమెంట్ తయారు చేయాలన్నారు. రాబోయే ఐదేళ్లలో 50 శాతం స్థూల విలువ జోడింపు జివిఎ సాధించే లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. జిల్లాలో కొబ్బరి ఉత్పత్తులు, లేస్ అల్లికలు, ఆక్వా ఉత్పత్తులు ద్వారా ఇంకా మెరుగైన ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను అన్వేషించి జోడించాలన్నారు. పర్యాటక, పారిశ్రామిక రంగాలను మరింత అభివృద్ధి చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు మెండుగా లభించి ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని, ఈ విధంగా పరిశోధనాత్మక ఆలోచనలతో వివిధ శాఖల్లో అందుబాటులో ఉన్న వనరులతో వృద్ధి సాధించేందుకు ఈ డాక్యుమెంట్ రూపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఒ జె.ఉదయభాస్కరరావు, సిపిఒ ఎం.మోహన్రావు, జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారి కెసిహెచ్.అప్పారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నాగరాణి

మహిళలపై అత్యాచారాలను అరికట్టాలి

జూనియర్ డాక్టర్పై హత్యాచారానికి వ్యతిరేకంగా నిరసనలు



నరసాపురం : నిరసన తెలుపుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి - నరసాపురం

పట్టణంలో సెయింట్ ఆన్స్ విద్యార్థులు సోమవారం కలకత్తాలోని మహిళా డాక్టర్పై జరిగిన అత్యాచారం, హత్యకు నిరసన తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్లకార్డులు చేత పట్టుకొని మిషన్ హైస్కూల్ నుంచి పంజా సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. వారి నిరసనకు ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్ మద్దతు తెలిపారు. సెయింట్స్ ఆన్స్ అకాడమీ ఇన్ఛార్జి సమత మాట్లాడుతూ హత్యాచార ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. ఇటువంటి ఘటనలు ఎక్కడా జరక్కుండా ఉండాలంటే కొత్త చట్టాలు తీసుకొచ్చి శిక్షలు కఠినంగా అమలు చేయాలని కోరారు. ట్రెయినీ డాక్టర్కే భద్రత కల్పించలేకపోతే తల్లిదండ్రులు పిల్లలను పైచదువులకు పంపిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వి.సుభాషిణి, ఆశాలత పాల్గొన్నారు.

జూనియర్ డాక్టర్పై హత్యాచారాన్ని ఖండిస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యాన స్థానిక యుటిఎఫ్ కార్యాలయం నుంచి ఎంపిడిఒ కార్యాలయం వరకూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఆ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు ఎం.మార్కండేయులు మాట్లాడగా జిల్లా కార్యదర్శి పి.కృష్ణకుమారి, నేతలు యు.రాజశ్రీ, ఎస్.అజయ్కుమార్, ఎన్వి.సత్యనారాయణ, జిఆర్.సునీల్, పి.శ్యాంసన్, పి.కల్యాణి, ఎం.లక్ష్మికళ, ఎం.అపర్ణ పాల్గొన్నారు.

పెంటపాడు : పెంటపాడులోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద అంగన్వాడీ, ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ప్రాజెక్టు లీడర్ జె.శ్యామలాకుమారి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, సిపిఎం మండల కార్యదర్శి చిర్ల పుల్లారెడ్డి మాట్లాడారు. జూనియర్ డాక్టర్పై అత్యాచారం చేసి నిర్దాక్షిణ్యంగా చంపేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీత మేరీ, ఆర్.అనురాధ, వి.కనకమాలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గణపవరం : కలకత్తాలో వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచారాన్ని ఖండిస్తూ సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్స్ ఆశా వర్కర్లు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షులు ఎం.పెంటారావు మాట్లాడుతూ మహిళలపై ఎక్కడపడితే అక్కడ దాడులు జరుగుతున్నాయని తెలిపారు. అంగన్వాడీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.ఝాన్సీ, ఎమ్డి హసీనాబేగం మాట్లాడారు. కార్యక్రమంలో ఆశాలు, రాయపరెడ్డి వెంకటరమణ, జి.శ్రావణి, ఆర్.లక్ష్మి, జి.జ్ఞాన, పి.శిరీష, అంగన్వాడీలు పాల్గొన్నారు.

భీమవరం టౌన్ : మహిళలపై జరుగుతున్న హత్యలకు అంతు లేదా అని, శాశ్వత పరిష్కారానికి మార్గం చూడాలని 32 డెంటల్ కేర్ హాస్పటల్ డాక్టర్ గౌతమ్ అన్నారు. సోమవారం పశ్చిమ బెంగాల్లోని ఆర్జికర్ మెడికల్ కాలేజీలో విధులు నిర్వర్తిస్తున్న జూనియర్ డాక్టర్ హత్యకు నిరసనగా శ్రీవిజ్ఞాన వేదిక, వండర్ కిడ్స్ స్కూల్ ఆధ్వర్యంలో మెంటేవారితోటలో ధర్నా, నిరసన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ గౌతమ్ మాట్లాడుతూ అత్యాచారాలు చిన్న పిల్లలపై కూడా జరుగుతున్నాయని, కొత్త చట్టాలను తీసుకురావాలని తెలిపారు. స్కూల్ డైరెక్టర్ అల్లు రామకృష్ణ, ప్రిన్సిపల్ అల్లు వనజాక్షి, నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ గాదిరాజు రంగరాజు, బార్ అసోసియేషన్ సభ్యులు, స్కూల్ ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.



ఉండిలో

ఆకివీడు : మహిళలపై అత్యాచారాలు అరికట్టాలని ఎస్ఎఫ్ఐ నాయకులు టి.ప్రసాద్ అన్నారు. కలకత్తా ఘటనను నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ, ఐద్వా, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రసాద్ మాట్లాడుతూ మహిళలపై అత్యాచారాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయన్నారు. ప్రభుత్వం అనేక చట్టాలు చేసినా అమలుకు నోచుకోవడం లేదన్నారు. మహిళా సంఘం నాయకులు సందక ఉదయకుమారి మాట్లాడుతూ దేశంలో నిర్భయ వంటి చట్టాలు ఎన్ని వచ్చినా కామాంధులు పట్టించుకోవడం లేదన్నారు. మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ నాయకులు బి.రాంబాబు మాట్లాడుతూ కలకత్తాలో పెద్ద ఎత్తున ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు జరుగుతున్నా మమతా బెనర్జీ ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో డోకల లక్ష్మి, బత్తిలి పార్వతి, బి.కళ్యాణి పి.కృష్ణవేణి, జి.రాణి, బి.గణేష్ పాల్గొన్నారు.

ఉండి : ట్రెయినీ డాక్టర్ను అతికిరాతకంగా అత్యాచారం చేసి హత్య చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జనసేన నియోజకవర్గ ఇన్ఛార్జి జుత్తిగ నాగరాజు డిమాండ్ చేశారు. సోమవారం రాత్రి ఉండి సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహం మెయిన్ సెంటర్ వరకూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునేలా ఒక ట్రెయినీ డాక్టర్పై అత్యాచారం చేయడం దారుణమన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే నిందితుడిని కఠినంగా శిక్షించాలని లేనిపక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు ఎడవెల్లి వెంకటేశ్వరరావు, నాయకులు పాటూరి మోహన్, మోపిదేవి హరి, కేసన్న సాయిరాం, తాడికొండ గోపి పాల్గొన్నారు.

మొగల్తూరు : కలకత్తాలో వైద్యురాలిపై అఘాయిత్యానికి పాల్పడి హత్య చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మొగల్తూరులోని అంగన్వాడీ సిబ్బంది ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ ప్రాంతంలో సోమవారం సాయంత్రం అంగన్వాడీ సిబ్బంది మానవహారం, ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. బాధ్యులను కఠినంగా శిక్షించే విధంగా చట్టాలు రూపొందించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది జి.పెద్దింట్లు, ఎస్.సారమ్మ, ఎ.సీతారత్నం పాల్గొన్నారు.

పెనుమంట్ర: జూనియర్ డాక్టర్పై హత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ పెనుమంట్ర పిహెచ్సి వైద్యులు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు కె.లావణ్య, కనకప్రియ మాట్లాడగా సిబ్బంది జ్యోతి, హెచ్ఎస్.మల్లేశ్వరరావు, ఎల్టి.మూర్తి, రేవతిరెడ్డి, ముఖేష్, హృదయ రాజు, శ్రీను, సురేష్ బాబు, వీరమ్మ, పాల్గొన్నారు.



పెంటపాడులో..

అర్జీల పరిష్కారంలో అలసత్వం తగదు

కలెక్టర్ చదలవాడ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (మీకోసం)లో అందిన అర్జీలకు నాణ్యతతో కూడిన సత్వర పరిష్కారం అందించాలని, అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని కలెక్టర్ చదలవాడ నాగరాణి హెచ్చరించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో మీకోసం కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్తోపాటు డిఆర్ఒ జె.ఉదయ భాస్కరరావు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 112 వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ దరఖాస్తులను నాణ్యతతోపాటు నిర్దేశిత సమయంలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. పిజిఆర్ఎస్ నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, అర్జీల పరిష్కారానికి ప్రభుత్వ మార్గదర్శకాలను తూచ తప్పక పాటించాలన్నారు. ప్రతి అర్జీని సంబంధిత ప్రధాన అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, పేదలందరికీ ఇళ్ల పథకం కింద ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూవివాదాల అంశాలకు సంబంధించిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ జె.ఉదయభాస్కరరావు, జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారి డాక్టర్ కెసిహెచ్.అప్పారావు, డిఎల్డిఒ ఎవి.అప్పారావు, వయోవృద్ధుల సంక్షేమ అప్పిలేట్ ట్రిబ్యునల్ మెంబరు మేళం దుర్గాప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



సమస్యలు వింటున్న కలెక్టర్

మహిళలు ఆర్థికంగా పురోభివృద్ధి సాధించాలి

మంత్రి రామానాయుడు

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

నేటి సమాజంలో మహిళలు ఆర్థికంగా పురోభివృద్ధి సాధించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, మహిళల అభ్యున్నతికి రాఘవేంద్ర ఛారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. శివదేవునిచిక్కాలలో శ్రీ రాఘవేంద్ర ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుట్టుశిక్షణ పొందిన 60 మంది మహిళలకు కుట్టుమిషన్లు, సర్టిఫికెట్లు, కంప్యూటర్ శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లను సోమవారం మంత్రి చేతులమీదుగా అందజేశారు. మహిళలు ఆర్థికంగా ఎదగడంతోపాటు కుటుంబానికి చేయూతగా ఉండాలనే ఉద్దేశంతోనే దేశంలోనే మొట్టమొదటిసారిగా ఆనాడు చంద్రబాబు డ్వాక్రా వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. కార్యక్రమానికి ట్రస్ట్ ఛైర్మన్ నిమ్మల అనంత వెంకట రామారావు అధ్యక్షత వహించారు. మాజీ ఎంపీ కనుమూరి బాపిరాజు, గ్రామ సర్పంచి దిడ్ల మణివజ్రం, ప్రముఖులు వడ్డే నారాయణరావు, వేగేశ్న తాతరాజు, పూడూరి కృష్ణమూర్తి, నాయకులు ర్యాలీ శివరామకృష్ణ ప్రసాద్, వడ్డే గణేష్, సాధనాల ఉదయ భాస్కర్, వడ్డే నారాయణస్వామి, యువన చినబాబు, కోటిపల్లి చినబాబు, గంగాబత్తుల గణేష్, బోడపాటి కాశీ విశ్వనాథం, నీలం నారాయణమూర్తి, కోడి విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తున్న మంత్రి నిమ్మల

శ్మశాన వాటిక అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన

శివదేవుని చిక్కాలలో హిందూ శ్మశానవాటిక అభివృద్ధి పనులకు మంత్రి రామానాయుడు శంకుస్థాపన చేశారు. సిఎస్ఆర్ నిధులు రూ.10 లక్షలు, ఎన్ఆర్ఐ మోపిదేవి నరసింహనాయుడు విరాళం రూ.10 లక్షలు, శ్రీ రాఘవేంద్ర ఛారిటబుల్ ట్రస్ట్ విరాళం రూ.10 లక్షలు కలిపి మొత్తం రూ.30 లక్షలతో చేపట్టనున్న హిందూ శ్మశాన వాటిక అభివద్ధి పనులకు ఆయన భూమి పూజ చేశారు. కార్యక్రమంలో రాఘవేంద్ర ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ నిమ్మల అనంత వెంకటరామారావు, వడ్డే నారాయణరావు, వేగేశ్న తాతరాజు, పూడూరి కృష్ణమూర్తి, సర్పంచి దిడ్ల మణి వజ్రం, నేతలు పాల్గొన్నారు.

3 ఐఎస్ఒ సర్టిఫికెట్లు నిట్ సొంతం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఎపి నిట్) మూడు ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డ్డైజేషన్ (ఐఎస్ఒ) సర్టిఫికెట్లను దక్కించుకున్నట్లు నిట్ ఇన్ఛార్జి డైరెక్టర్ బిఎస్.మూర్తి తెలిపారు. ఇటీవల ఐఎస్ఒ సంస్థ ప్రతినిధులు నిట్ విద్యాసంస్థలోని గెస్ట్హౌస్, భవనాలు, ప్రయోగశాలలు, యంత్రాల పనితీరు, ఇంజినీరింగ్ విభాగాలు, ఇతర సదుపాయాలను పరిశీలించారు. రికార్డుల నిర్వహణ, బోధన, బోధనేతర సిబ్బంది వివరాలు, విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ విద్యాసంస్థను 2015లో ఏర్పాటు చేసినా తక్కువ సమయంలోనే మంచి వృద్ధిని సాధించడంతోపాటు ఇతర జాతీయ విద్యా సంస్థలతో పోటీపడుతూ, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలను అమలు చేయడం, రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండటంతో మూడు కేటగిరి విభాగాల్లో ఐఎస్ఒ సర్టిఫికెట్లను ప్రకటించారు. దీనిలో ఐఎస్ఒ-9001 క్వాలిటీ మేనేజ్ మెంట్ సిస్టమ్ గుడ్ ఆఫ్ అకడమిక్, అడ్మినిస్ట్రేషన్, ఐఎస్ఒ-14001 ఎన్విరాన్ మెంటల్ గ్రీన్ ఆడిట్ సర్టిఫికెట్, ఐఎస్ఒ-50001 ఎనర్జీ మేనేజ్మెంట్ సర్టిఫికెట్ ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా ఇన్ఛార్జి డైరెక్టర్ డాక్టర్ బిఎస్.మూర్తి, రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్రెడ్డి మాట్లాడుతూ తమ విద్యా సంస్థ ఐఎస్ఒ సర్టిఫికెట్లను పొందటం తమకెంతో గర్వకారణంగా ఉందన్నారు. సర్టిఫికెట్లు రావటం వెనక బోధన, బోధనేతర సిబ్బంది కషి ఎంతో ఉందని, భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించేలా ఈ జాతీయ విద్యాసంస్థను తీర్చిదిద్దుతామని వివరించారు.

పత్రికలు ప్రజాపక్షం వహించాలి

ప్రజాశక్తి ప్రత్యేక సంచిక ఆవిష్కరణలో పెదఅమిరం సర్పంచి సోమేశ్వరరావు

ప్రజాశక్తి - కాళ్ల

పత్రికలు ఎల్లప్పుడూ ప్రజాపక్షమే వహించాలని పెదఅమిరం గ్రామ సర్పంచి డొక్కు సోమేశ్వరరావు అన్నారు. పెదఅమిరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను గ్రామ సర్పంచి డొక్కు సోమేశ్వరరావు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిష్పక్షపాతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పత్రికలపై ఉందని, ఆ బాధ్యతను ప్రజాశక్తి నెరవేరుస్తోందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి జవ్వాది లీలాకిషోర్, ప్రజాశక్తి డివిజన్ ఇన్ఛార్జి గుండా సాయికుమార్, కాళ్ల విలేకరి జి.శ్రీనివాసులు, సర్క్యులేషన్ ఇన్ఛార్జి టి.పెద్దిరాజు పంచాయతీ వార్డు సభ్యులు బిరుదుగడ్డ జాషువా, కాసుల ప్రసాద్, ఆరేపల్లి పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న సర్పంచి డొక్కు సోమేశ్వరరావు

ఉద్యోగ దిక్సూచిని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

నరసాపురంలో ఈ నెల 23న నిర్వహించే ఉద్యోగ దిక్సూచి' కార్యక్రమాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నేషనల్ కెరీర్ సర్వీస్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే ప్లేస్మెంట్ డ్రైవ్లో అమర రాజా గ్రూప్, షిరిడిసాయి సాఫ్ట్వేర్ కన్సల్టెన్సీ, జగదీష్ మెరైన్, సంధ్యమెరైన్, సూర్యామిత్ర ఎగ్జిమ్ ప్రయివేట్ లిమిటెడ్, టాటా మోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ముత్తూట్ ఫైనాన్స్, హెటిరో ఫార్మా, గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, బ్లూ స్టార్ వంటి ప్రముఖ కంపెనీలతో పాటు మరికొన్ని ఇతర కంపెనీల్లో జూనియర్ సాఫ్ట్వేర్ డెవలపర్, టెస్టింగ్ డెవలపర్, ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, సూపర్వైజర్, ఫార్మా అసిస్టెంట్, మెషిన్ ఆపరేటర్, లోన్ ఆఫీసర్ సుమారు 450 పైగా ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు 18 నుండి 35 ఏళ్ల వయసు మధ్య కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థులు అర్హులని, కంపెనీల నిబంధనలను అనుసరించి ఎంపిక చేస్తారని, నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ లింకు https//tinyurl.com/Placement-cell-WG ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరు కావాలని తెలిపారు. ఇతర వివరాలకు నాగేంద్ర - 9502024765, ప్రసన్న - 70138 96277, రాధిక - 94418 41622 నంబర్లను సంప్రదించాలని కోరారు.

భాష్యం విద్యార్థికి ట్రిపుల్ ఐటి సీటు

ప్రజాశక్తి - పెనుగొండ

స్థానిక కంబలావారి వీధిలోని భాష్యం పాఠశాలలో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకూ విద్యనభ్యసించిన పెనుగొండ గ్రామానికి చెందిన ఎన్.శ్రీరామ్‌చరణ్ రాష్ట్ర ప్రతిష్టాత్మక రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం 2024-25 విద్యా సంవత్సరానికి గాను ట్రిపుల్ ఐటి నూజివీడులో ప్రవేశానికి అర్హత సాధించారని భాష్యం ప్రిన్సిపల్ ఎన్.వెంకట అప్పారావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ పెనుగొండ మండలం నుండి ట్రిపుల్ ఐటికి ఒకే ఒక్క విద్యార్థి ఎంపిక కావడం, అదీ భాష్యం విద్యార్థి కావడం తమకెంతో గర్వకారణమన్నారు. విద్యార్థిని భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ, హనుమంతరావు, ఎ.మన్నారాయణ అభినందించారు.

వృద్ధులకు గొడుగుల పంపిణీ

పాలకొల్లు :పాలకొల్లు పెన్షనర్స్ భవనంలో సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం సారధ్యంలో వంద మంది నిరుపేద వృద్ధులకు గొడుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ సంఘం అధ్యక్షులు వంగా నరసింహారావు, కార్యదర్శి జిఎస్ఎన్.మూర్తి మాట్లాడుతూ వృద్ధాప్యం అనేది జీవితంలో అనివార్యమన్నారు. వృద్ధుల సంరక్షణ, సంక్షేమం కోసం ప్రభుత్వం చట్టపరిధిలో నిబంధనలు, వృద్ధుల ఆరోగ్యపరంగా, కుటుంబ పరంగా, ఆర్థికపరంగా ఇంకా ఎన్నో బయటకు చెప్పుకోలేని అనేక సమస్యలతో బాధ పడుతున్నారని చెప్పారు. యర్రంశెట్టి వెంకటరత్నం, కలిదిండి వెంకటపతిరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దాతలు వేగేశ్న వెంకట తిరుపతిరాజు, పేరిచర్ల సత్య ప్రతాపరాజు, కొండెబ్బ సూరిబాబు, వంగా నరసింహారావుకు నిర్వాహకులు, వృద్ధులు కృతజ్ఞతలు తెలిపారు. మామం బాల కొండలరావు, కలిదిండి నరసింహారావు పాల్గొన్నారు.

మొయ్యేరులో శానిటేషన్

గణపవరం:మండలంలోని మొయ్యేరులో పారిశుధ్య నిర్మూలనకు కృషి చేస్తున్నట్లు గ్రామ సర్పంచి దూళ్ల కుటుంబరావు సోమవారం తెలిపారు. వర్షాల వల్ల ప్రజలకు అంటురోగాలు దరిచేరకుండా అన్నివార్డుల్లో శానిటేషన్ చేసినట్లు చెప్పారు. మురుగునీరు నిల్వలేకుండా డ్రెయినేజీల్లో సిల్టు తొలగించి నీరు వెళ్లే విధంగా చేసినట్లు చెప్పారు. ప్రజలకు తాగునీటిని ఎప్పటికప్పుడు ఫిల్టర్ చేసి అందిస్తున్నామన్నారు. గ్రామంలో ఎవరికైనా జ్వరం, దగ్గు ఉంటే వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి వెళ్లి వైద్యం పొందాలని సూచించారు.

చలో విశాఖను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

బడా కార్పొరేట్ కంపెనీల లాభాల్లో శ్రామికులకు న్యాయమైన వాటా దక్కే వరకూ పోరాటాలు సాగించాలని ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1, 2, 3వ తేదీల్లో విశాఖ పట్టణంలో జరగనున్న ఎఐటియుసి జాతీయ సమ్మేళనం పోస్టర్‌ను సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సోమసుందర్ మాట్లాడుతూ విశాఖ పట్టణంలో జరిగే జాతీయ సమ్మేళనంలో కార్మికవర్గానికి సంబంధించి కీలక అంశాలపై చర్చిస్తారని తెలిపారు. కార్పొరేట్ కంపెనీల సంపదను పున:పంపిణీ చేయాలన్న డిమాండ్‌పై భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారన్నారు. ఎఐటియుసి ఏరియా కమిటీ అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు మాట్లాడారు. ఏరియా కమిటీ కార్యదర్శి మండపర్తి హరీష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోనా లక్ష్మణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు తదితరులు మాట్లాడారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

నరసాపురం:సీతారామపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్ సోమవారం తనిఖీ చేశారు. ఎంఎల్ఎ నాయకర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ నాణ్యత పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు, స్కూల్ యాజమాన్యాలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వంలో నాడు-నేడులో కట్టిన బాత్‌రూమ్‌లకు సంవత్సరం నుండి తలుపులు లేవని, తలుపులు వేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బందెల రవీంద్ర, వలవల నాని, నిప్పులేటి తారక రామారావు పాల్గొన్నారు.

తహశీల్దార్లతో ఎంఎల్ఎ సమీక్ష

ప్రజాశక్తి - నరసాపురం

ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్ సోమవారం మొగల్తూరు, నరసాపురం మండలాల తహశీల్దార్లతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. మండలంలో ఫిషింగ్ హార్బర్ నిర్మాణం, డంపింగ్ యార్డ్ సమస్యకు పరిష్కారం, ఆక్వా యూనివర్సిటీ నిర్మాణ పనులు, నర్సాపురం, మొగల్తూరు మండలాల్లో పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ తదితర అంశాలపై నరసాపురం, మొగల్తూరు మండలాల తహశీల్దార్లతో మాట్లాడారు.

సమస్యల పరిష్కారం కోసం ప్రజావేదిక

ప్రజాశక్తి - తణుకు రూరల్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావేదిక కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ వర్మ అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమాన్నుద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా తమ సమస్యలకు తక్షణ పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రజల నుంచి ఎటువంటి అర్జీలూ రాలేదన్నారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి కోటేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

ఆదిత్య విద్యార్థుల ర్యాలీ

తణుకు:దేశంలో బాలికల, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టి, చట్టాలను కఠినంగా అమలు చేయాలని ఆదిత్య స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ గురుజు ఆదిశేషు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఆదిత్య స్కూల్ ఆవరణలో రాఖీ పూర్ణిమ సందర్భంగా బాలికల రక్షణ - బాలికల హక్కుల పరిరక్షణ నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రాఖీ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ గురుజు రమాకాంత్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను విజయవంతం చేయాలి

కాళ్ల:నెలకోసారి జరిగే స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల్లో ఉపాధ్యాయులందరూ పాల్గొని విజయవంతం చేయాలని భీమవరం డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి ఎన్.శ్రీనివాసరావు అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోపల్లెలో జరుగుతున్న ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన పరిశీలించి సూచనలు చేశారు. పిల్లలు ఆశించిన సామర్థ్యాల సాధనకు ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కోరారు. ఎంఇఒ-1 రవీంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల, తల్లిదండ్రుల బాధ్యతను కూడా గురువులే తీసుకొని వారి ఉన్నతికి కృషి చేయాలని కోరారు. ఎంఇఒ-2 వేంద్ర వెంకటేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్ఎం కె.నిర్మలాదేవి, సెక్రటరీ వి.రవికుమార్‌రాజు పాల్గొన్నారు.

సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ

ప్రజాశక్తి - మొగల్తూరు

మొగల్తూరులోని ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఎంపిడిఒ ఉండ్రు బాబ్జి రాజు పర్యవేక్షణలో సర్పంచులకు రాజ్యాంగం కల్పించిన అధికారాలు, బాధ్యతలు, విధులపై అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శులు నిర్వర్తించాల్సిన విధులపై ఇఒపిఆర్‌డి మేడిది నవీన్‌కిరణ్, కార్యదర్శులు ఐఎస్ఎన్.రాజు, పి.సాయిరామ్, వై.కృష్ణ, వివరించారు.

విద్యా సంస్థల్లో రక్షాబంధన్ వేడుకలు

తాడేపల్లిగూడెం : స్థానిక సుబ్బారావుపేట, 5వ వార్డులోని భవిత వికలాంగ బాల బాలికల పాఠశాలలో సోమవారం సక్షమ్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా జిల్లా సక్షమ్ అధ్యక్షులు కెఎస్‌కెఎస్ అప్పారావు, కోశాధికారి దుర్గారావు, సంయుక్త కార్యదర్శి విజయలక్ష్మి మాట్లాడారు. వికలాంగుల పట్ల వివక్ష చూపకూడదన్నారు. అనంతరం విద్యార్థులకు రాఖీలు కట్టి, మిఠాయిలు పంచి, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్‌కె.బాలయ్య ఈశ్వరయ్య, ఎం.చంద్రకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బి.జ్యోతి పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : అన్నా చెల్లెల్ల అనురాగానికి , అక్క తమ్ముళ్ల ఆప్యాయతకు ప్రతీకగా రక్షాబంధన్ ఉత్సవాన్ని జరుపుకుంటున్నామని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ్ అవార్డు గ్రహీత మరియు వాణి పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ వాణి కృష్ణ అన్నారు. స్థానిక సుబ్బారావుపేట వాణీ పబ్లిక్ స్కూల్‌లో సోమవారం రక్షాబంధనోత్సవాన్ని విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వాణి స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలపై అత్యాచారాలు రూపుమాపాలి

ప్రజాశక్తి - వీరవాసరం


మాట్లాడుతున్న ఎంపిపి దుర్గాభవాని

దేశంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను రూపుమాపే విధంగా ప్రభుత్వాలు మరిన్ని కఠిన చర్యలు తీసుకోవాలని వీరవాసరం మండల పరిషత్ అభిప్రాయపడింది. వీరవాసరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం ఎంపిపి వీరవల్లి దుర్గాభవాని అధ్యక్షతన ఎంపిడిఒ విజయసారథి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కోల్‌కత్తాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన హత్యాచారంపై మండల పరిషత్ సమావేశం మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేసింది. వైద్యులపై జరుగుతున్న దాడులను నిరోధించే విధంగా ప్రజా ప్రతినిధులు సహకరించాలని కొణితివాడ పిహెచ్‌సి వైద్యుడు నవనీత్ సమావేశంలో కోరడంతో ఎంపిపి అందుకు సంఘీభావం వ్యక్తం చేశారు. ఎంపిటిసి గుళ్లిపల్లి విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు, పిల్లల పట్ల జరుతున్న లైంగికదాడులకు పాల్పడుతున్న వారిపై అరబ్ దేశాల తరహా చట్టాలు తేవాల్సిన అవసరం ఉందన్నారు. తహశీల్దార్ ఎవి.రామాంజనేయులు మాట్లాడుతూ భూములు రీ సర్వే కొన్ని ప్రాంతాల్లో సక్రమంగా జరగకపోవడం వల్ల రైతుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోందన్నారు. సర్పంచి కారిపెల్లి శాంతిప్రియ మాట్లాడుతూ మత్స్యపురిలో ఎఎన్ఎం పనితీరు బాగోలేదని ఆశా, అంగన్‌వాడీ సిబ్బందిని ఇబ్బంది పెడుతోందంటూ మండల వైద్యాధికారిని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. మడుగుపోలవరంలో పాఠశాలపై పడిపోవడానికి సిద్ధంగా ఉన్న ఒ.హెచ్‌ఆర్‌ను తక్షణం తొలగించాలని ఆ గ్రామ సర్పంచి పరమేశ్వరరావు, ఎంపిటిసి అంగర కుటుంబరావు ఎఇ స్వాతిని కోరగా సాంకేతిక పరీక్షల అనంతరం తొలగింపు చర్యలు తీసుకుంటామన్నారు. నరసాపురం రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న మత్స్యపురిని వీరవాసరం పోలీస్‌స్టేషన్ పరిధిలోకి తీసుకురావాలంటూ ఎంపిటిసి అడ్డాల శ్రీరామ్మూర్తి ప్రతిపాదనను తీర్మానించడంతో పాటు మండల పరిషత్ భవనానికి మరమ్మతుల నిమిత్తం రూ.14 లక్షలతో చేసిన తీర్మానాలను సభ్యులు ఆమోదించారు. సమావేశంలో జెడ్‌పిటిసి గుండా జయప్రకాష్ నాయుడు, ఎంపిటిసిలు కొల్లేపర శ్రీనివాసరావు, పద్మకళ, వర్ధినీడి వెంకటలక్ష్మి, ఇందిర, సర్పంచులు వేంద్ర లీలాకృష్ణ, కురెళ్ల పద్మావతి పాల్గొన్నారు.

ధన్యజీవి శ్రీరామ్మూర్తి

ప్రజాశక్తి - ఆచంట

సిపిఎం ఉమ్మడి జిల్లా పూర్వ కార్యదర్శి వర్గ సభ్యులు, రైతు సంఘం నేత వలవల శ్రీరామ్మూర్తి ధన్యజీవి అని సిపిఎం సీనియర్ నాయకులు తలుపూరి బుల్లబ్బాయి, తోటపల్లి సత్యనారాయణ, నెక్కంటి కృష్ణమూర్తి అన్నారు. సోమవారం సాయంత్రం సిపిఎం కార్యాలయం వద్ద ఉద్యమాల ముద్దుబిడ్డ వలవల శ్రీరామ్మూర్తి మృతి పట్ల సిపిఎం మండల కమిటీ సంతాపం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా వలవల శ్రీరామ్మూర్తి చిత్రపటానికి సిపిఎం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలో పలువురు మాట్లాడుతూ తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన వ్యక్తిగా ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రధాన భూమిక పోషించారనిచ శ్రీరామ్మూర్తి మరణం అందర్నీ కలిసి వేచిందని అన్నారు. ఉపాధ్యాయునిగా పనిచేసిన ఆయన అభ్యుదయ భావాలు సోషలిస్ట్ చైతన్యంతో జిల్లాలో ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాణంలో ప్రజాశక్తిలో ముఖ్యపాత్ర పోషించారని కొనియాడారు. సిపిఎం నరసాపురం డివిజన్ కార్యదర్శిగా రైతు సంఘం జిల్లా అధ్యక్షునిగా రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎంతో కాలం పని చేసి అందరి మన్నలు పొందారున్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిర్రా నరసింహమూర్తి, ఎస్‌విఎన్.శర్మ, పి.మోహన్‌రావు, బొబ్బ సత్యనారాయణ, చదలవాడ చంటిబాబు, తామరాపు దుర్గాప్రసాద్, మానుకొండ వీర్రాజు పాల్గొన్నారు.

నరసాపురం : వలవల శ్రీరామ్మూర్తి జీవితం నేటి తరానికి ఆదర్శ ప్రాయమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కౌరు పెద్దిరాజు అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయం వద్ద ఆ పార్టీ కార్యకర్తలు శ్రీరామ్మూర్తి మృతికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా పెద్దిరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న రోజుల్లో శ్రీరామ్మూర్తి వామపక్ష భావజాలానికి ఆకర్షితులై తన ఉద్యోగానికి స్వచ్ఛంద విరమణ ప్రకటించి సిపిఎం పార్టీలో పూర్తి కాలం కార్యకర్తగా చేరారని తెలిపారు. వరి, ఆక్వా, కొబ్బరి, అరటి, తమలపాకు, కూరగాయల రైతుల అభ్యున్నతికి విశేష కృషి చేశారన్నారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జల్లి రామ్మోహన్‌రావు, ఎడ్ల చిట్టిబాబు, తెలగంశెట్టి సత్యనారాయణ, పొన్నాడ రాము, పొగాకు నారాయణరావు, బూడిద జోగేశ్వరరావు, గుబ్బల నాగేశ్వరరావు, ఆదూరి సాంబమూర్తి పాల్గొన్నారు.

శ్రీరామ్మూర్తి కుటుంబానికి మంత్రి నిమ్మల పరామర్శ

పాలకొల్లు:సీనియర్ సిపిఎం నేత వలవల శ్రీరామ్మూర్తి కుటుంబాన్ని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ శ్రీరామ్మూర్తి మృతి సమాజానికి, ఉపాధ్యాయ కుటుంబానికి తీరనిలోటన్నారు. తాను వ్యక్తిగతంగా మంచి సలహాదారుడిని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీరామ్మూర్తి కుమారులు రామకృష్ణ, రవితో మాట్లాడారు. మంత్రి వెంట టిడిపి నేతలు పెచ్చెట్టి బాబు, జివి, కెవి.సీతారాం పాల్గొన్నారు. ఇంకా పలువురు సిపిఎం నేతలు, ఉపాధ్యాయులు, నేతలు శ్రీరామ్మూర్తి కుటుంబాన్ని పరామర్శించారు.

ప్రజలకు అందుబాటులోనే పరిపాలన : ఎంఎల్ఎ

ఉండి:ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలన్నీ అందుబాటులోనే ఉంచి పరిపాలన కొనసాగించాలన్నదే తమ అభిమతమని ఉండి ఎంఎల్ఎ కనుమూరి రఘురామకృష్ణంరాజు అన్నారు. సోమవారం ఉండి అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ కార్యాలయ ప్రాంగణాన్ని పరిశీలించిన ఆయన మాట్లాడారు. రైతు భరోసా కేంద్రాలను ఎఎంసిలోని పాత కార్యాలయానికి మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతు భరోసా కేంద్రం ఎఎంసిలోకి రావడం వల్ల రైతులకు మరింత లబ్ధి చేకూరుతుందన్నారు. పోలీస్ స్టేషన్‌కు సొంతభవనం లేకపోవడంతో ప్రస్తుతం తహశీల్దార్ కార్యాలయం పక్కనే ఉన్న రైతు భరోసా కేంద్రంలోకి పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు పాల్గొన్నారు.

రైతులు ఇ - పంట నమోదు చేసుకోండి

ఆకివీడు:మండలంలోని రైతులు విధిగా ఇ పంట నమోదు చేయించుకోవాలని తహశీల్దార్ నండూరి వెంకటేశ్వరరావు రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ క్రాప్ బుకింగ్ వల్ల అన్ని రకాల రైతు సంక్షేమ పథకాలు పొందే అవకాశం ఏర్పడుతుందన్నారు. రైతులు వెంటనే ఇ పంట నమోదు చేయించుకుని ప్రభుత్వం ఇచ్చే పథకాలను ప్రతి ఒక్కరూ పొందాలన్నారు.

25 ఏళ్ల పోరాటం ఫలించింది

ఉండి:25 సంవత్సరాలుగా తమ గ్రామానికి తాగునీరు తీసుకువెళ్లాలని పోరాటం ఎంఎల్ఎ కనుమూరి రఘురామకృష్ణంరాజు వల్ల ఫలించిందని పాములపర్రు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం పాములపర్రు సర్పంచి కేసన శాంతికుమారి బలుసులరావు, ఎంపిటిసి ఎడవెల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామస్తులు ఎంఎల్ఎను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా తమ గ్రామానికి ఉండి ప్రధాన పంట కాలువ నుంచి నీరు వచ్చేదని, అయితే రోడ్డుకి ఇరువైపులా కొంతమంది ఆక్రమించి మరుగుదొడ్ల పైపులను పంట కాలువలోకి వదిలేయడం, మందుబాబులు సీసాలు పడేయడం వల్ల పంట కాలువ నీరు కలుషితమైపోయి ప్రజలు రోగాలు బారిన పడుతున్నారని, ఈ విషయాన్ని గత పాలకుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయిందన్నారు. ఎంఎల్ఎ రఘురామకష్ణంరాజు దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి ఆక్రమణదారుల ఇళ్లను కూల్చివేయాలని ఆదేశించడం శుభ పరిణామమన్నారు.

రజకుల సమస్యలు పరిష్కరించాలి

రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ

ప్రజాశక్తి - పాలకోడేరు

రజకుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని ఎపి రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ సమావేశం కోరింది. సమావేశంలో సోమవారం కుముదవల్లిలో జరిగింది. సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి మడక రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు యండమూరి సుబ్బారావు, నేతలు వర్ధిపర్తి శ్రీనివాసరావు, యండమూరి నాగేంద్ర పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు నాగేంద్ర మాట్లాడుతూ చదువుకున్న రజక యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్నారు. వర్ధిపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ రజకుల చెరువులపై దళారీల పెత్తనం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం లీజులు తగ్గించి వృత్తిదారులకు పూర్తి హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. యండమూరి సుబ్బారావు మాట్లాడుతూ రజకులు బట్టలు ఆరవేసుకునే స్థలాలు, ఇళ్ల స్థలాలుగా హెల్త్ సెంటర్లుగా నిర్మిస్తామని రజకుల వద్ద లాక్కుంటూ వృత్తిదారులను ఇబ్బంది పెట్టడం సరైంది కాదన్నారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి మడక రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం రజకుల పట్ల చాలా వివక్ష చూపిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పాలకోడేరు మండల కమిటీని ఎన్నుకున్నారు. సమావేశంలో మల్లిపూడి వెంకటేశ్వర్లు, గుంపర్తి చినరామ్మూర్తి, ఉప్పలపాటి వెంకటేశ్వరరావు, మోతే శ్యాంబాబు, పాలకోడేటి శ్రీనివాస్, పెద్ద రామ్మూర్తి, కుమారస్వామి, పెద్దిరాజు పాల్గొన్నారు.

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

ప్రజాశక్తి - నరసాపురం

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా సోమవారం పట్టణంలోని శివాలయం సెంటర్లో ఉన్న కెమెరా సృష్టికర్త లూయిస్ మాండ్ డాగ్యూరే విగ్రహం వద్ద ఫొటోగ్రాఫర్లు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం డాగ్యూరే విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో నరసాపురం ఫొటోగ్రాఫర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు క్యాపిటల్ రాజు, సెక్రటరీ రాంబాబు, ట్రెజరర్ కోట్ల బాలకృష్ణ పాల్గొన్నారు.

భీమవరం టౌన్ : గత చరిత్రకు చిహ్నాలు ఛాయాచిత్రాలేనని, కెమెరా సృష్టికర్త లూయిస్ డాగ్యూరే కెమెరా కనుగొనకపోతే చరిత్రకు చిహ్నాలు లేవని టిడిపి రాష్ట్ర నాయకులు మెంటే పార్థసారధి, ఎఎంసి మాజీ ఛైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రం అధ్యక్షులు గాదిరాజు సుబ్బరాజు, అరసవల్లి సుబ్రమణ్యం అన్నారు. భీమవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో భీమవరం ఏరియా ఫొటో గ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సహకార సౌజన్యంతో సోమవారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.అనంతరం 16 మంది సీనియర్ ఫొటో గ్రాఫర్లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గంటా చంటి, జంగం మాణిక్యాలరావు, చెక్క శ్రీరామ్మూర్తి, రామాయణం పురుషోత్తం, ఆదిత్య బాబీ, నారాయణరావు, ఎన్.సుదర్శన్‌రావు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ ఏర్పాటుకు స్థల పరిశీలన

ఉండి:అన్నా క్యాంటీన్ ఏర్పాటుకు అనుగుణమైన స్థలాన్ని సోమవారం సాయంత్రం ఎంఎల్ఎ కనుమూరి రఘురామ కృష్ణంరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసేందుకు మూడు ప్రాంతాలను పరిశీలించామన్నారు. ఆయన వెంట టిడిపి మండల అధ్యక్షులు కరిమెరక నాగరాజు, కాగిత బుజ్జి, మంతెన సాయిలక్ష్మి పాల్గొన్నారు.

మార్క్ లిస్టు పోయినది

పశ్చిమ గోదావరి జిల్లా, కాళ్ళ మండలం, కోలనపల్లి గ్రామం, డోర్‌నెం.1-168 కి చెందిన వేగేశ్న రామసుధ D/o.నారాయణరాజు అను నాయొక్క ఒరిజినల్ మార్క్ లిస్ట్ పోయినది. మార్క్‌లిస్ట్ No.PC/10/0078745/9 Roll No.0178962, ZPH High స్కూల్ కాళ్ళ. ది.14-08-2024 తేదీన నా స్వగ్రామం కోలనపల్లి నుండి కాళ్ళ జిరాక్స్ సెంటర్‌కు మార్క్‌లిస్ట్ జిరాక్స్ తీయించు నిమిత్తం నా మోటారు సైకిల్‌పై తీసుకొని వెళుచుండగా దారి మధ్యలో పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

వేగేశ్న రామసుధ, D/o.నారాయణరాజు,
కోలనపల్లి, కాళ్ళమండలం, ప.గో.జిల్లా.
సెల్: 8919943552

ప్రకటన
మహారాజశ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పాలకొల్లు
O.S.No.70/2023

బిట్వీన్ :
అంజూరి వెంకట దుర్గ & అనదర్స్ ...వాద్లు
&
వెంపటాపు వరలక్ష్మి & అనదర్స్ ...ప్రతివాద్లు

1వ ప్రతివాది వెంపటాపు వరలక్ష్మి, W/o.శ్రీనివాసరావు, గగ్గిపర్రు విలేజ్ యలమంచిలి మండలం, ప.గో.జిల్లా., పై నెంబరు దావాలోని సమన్లు మీకు అమలు జరుపు నిమిత్తము ఎన్నిపర్యాయములు కోర్టు ద్వారా పంపినప్పటికీ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు దావాలోని సమన్లు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా అమలు చేయటం అయినది కాబట్టి మీరు ది.2-9-2024 సం॥రం తేదీన పైన తెలిపిన కోర్టులో ఉదయం గం.10.30 ని॥లకు స్వయంగా గాని ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క వాదనను దాఖలు చేసుకోవలెను. లేని యెడల మీ పరోక్షములో తీర్మానం చేయుదురని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

పాలకొల్లు **బీరా నరసింహమూర్తి**
తేది.19-8-24 వాది తరుపు అడ్వకేట్.

ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి తాడేపల్లిగూడెం వారి కోర్టులో
I.P.No.7/2023

బిట్వీన్ :
గంగ్రోజు మణి అయ్యప్ప ...పిటీషనర్
మరియు
1.దూబా రాజమ్మ, 2.చీర్ల దీపిక, 3.అఫీషియల్ రిసీవర్, ఏలూరు. ...రెస్పాండెంట్స్

మొదటి రెస్పాండెంట్ :
దూబా రాజమ్మ, భర్త ఆదినారాయణ, హిందూ, స్త్రీ, వయస్సు 50 సం॥లు, డోరునెం.11-21-3/2, సత్యన్నారాయణపేట, తాడేపల్లిగూడెం-534102, ప.గో.జిల్లా.

పై నంబరు గ్రంథమునందు మీకు అనేక పర్యాయములు నోటీసులు పంపియున్ననూ సదరు నోటీసు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొన కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం మీకు ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా సదరు పై గ్రంథములో **ది.27-8-2024** వాయిదా తేది అయి ఉన్నది. కావున సదరు వాయిదాకు మీరు గాని, మీ తరపున న్యాయవాది ద్వారా గాని శ్రీకోర్టు వారి ఎదుట ది.27-8-2024వ తేద ఉదయం గం.10.30 ని॥లకు పైన తెలిపిన కోర్టువారి ఎదుట హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలియ జేసుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.

మేడిది చిన్నకృష్ణమాచార్యులు
న్యాయవాది, తాడేపల్లిగూడెం
సెల్: 7036076151

IN THE COURT OF THE HON'BLE VIIth ADDL. DISTRICT JUDGE : ELURU
E.P.No.02/2021
O.S.No.177/2014

Between:
Sri Davuluri Hanumantha Rao ...DHR/Plaintiff
And
Smt.Gadde Venkata Lakshmi ...JDR/Defendant

పై నంబరు E.P లో JDR అయిన Smt.Gadde Venkata Lakshmi, W/o.Dharma Rao, R/o.D.No.4-58, Thimmapuram Village, D.Tirumala Mandal, W.G.Dist., అను వారికి నోటీసుల అమలు కొరకు ది.**23-8-2024** వాయిదా అయివున్నది. సదరు వాయిదా రోజు పైకోర్టు వారి ఎదుట ఉ.10.30 గం॥లకు స్వయముగా గాని ప్లీడరు గారి ద్వారా గానీ వచ్చి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల వారి పరోక్షమందు సంగతులు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఏలూరు **E.Srinivasa Babu**
తేది.10.08.2024 Advocate, Eluru.

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 153/2018

బిట్వీన్:
స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, పాలకొల్లు బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, పాలకొల్లు **-వాది**
అండ్
వేముల దుర్గామలేశ్వరి అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**

సమన్స్ టు:
D-1: వేముల దుర్గామలేశ్వరి, W/o. చంద్రశేఖర్, డోర్ నెం. 2-152, గంటాలమ్మగుడివద్ద, పూలపల్లి, పాలకొల్లు మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పాలకొల్లు బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 23-08-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 19-08-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 127/2020

బిట్వీన్:
స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, వీరవాసనం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసనం **-వాది**
అండ్
వేముల నాగలక్ష్మి అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**

సమన్స్ టు:
D-1: వేముల నాగలక్ష్మి, W/o. వెంకటరత్నంగాంధి, డోర్ నెం. 4-118, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: వేముల వెంకటరత్నంగాంధి, S/o. మోహన్‌రావు, డోర్ నెం. 4-118, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసనం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 22-08-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 19-08-2024 ఫోన్: 08814-274628

CHANGEOFNAME

I **DILIP DAS**, S/o. BUDDE DHANALAKSHMI, Previously Called "**BUDDE DILIP**" (Old Name) Resident of D.No.4-64, Azaraiapeta, Nuzvid, Eluru Dist, AndhraPradesh, Pin.521201. Now Changed my name from "**BUDDE DILIP**" TO "**DILIP DAS**" (New Name) Today onwards use my New name of or all Further Transactions.

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 124/2020

బిట్వీన్:
స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, వీరవాసనం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసనం **-వాది**
అండ్
వేముల హిమబిందు అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**

సమన్స్ టు:
D-1: వేముల హిమబిందు, W/o. ప్రసాద్, డోర్ నెం. 5-114, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: వేముల ప్రసాద్, S/o. వెంకటరత్నం, డోర్ నెం. 5-114, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసనం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 22-08-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 19-08-2024 ఫోన్: 08814-274628

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) TANUKU
I.P.No.25/2024

Between:
1.Chittala Venkata Durgarao
2.Chittala Ramadevi ...Petitioners
And
Smt. Yatam Lakshmi and others ...Respondents

పిటీషనర్స్ తరపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1. యాతం లక్ష్మి, భర్త నాగేశ్వరరావు, 55 సం॥లు బిజినెస్, డోరు నెం 14-167. అడ్డగర్ల వారి వీధి, అత్తిలి (విలేజ్ & మండలం) ప.గో జిల్లా, (R1)
2. గాజుల శ్రీనివాసరావు, తండ్రి సత్యనారాయణ, 50 సం॥లు, డోరునెం.12-41, తెనుకుల వారి కళ్ళెం, అత్తిలి (విలేజ్ & మండలం) ప.గో జిల్లా, (R2)
3. తోట అయ్యప్ప, తండ్రి వెంకట్రావు, 45 సం॥లు, డోరు నెం. 8-152/2. శివాలయం స్ట్రీట్, అత్తిలి (విలేజ్ & మండలం) ప.గో జిల్లా, (R3)
4.అడ్డగర్ల మహాలక్ష్మి, భర్త సత్తిబాబు, 45 సం॥లు, డోరునెం.14-162/2, అడ్డగర్ల వారి వీధి, అత్తిలి (విలేజ్ & మండలం) ప.గో జిల్లా, (R4).
5. తనాల శ్యామల భర్త వెంకట పెద్దిరాజు, 52 సం॥లు డోరు నెం. 14-174, అడ్డగర్ల వారి వీధి. అత్తిలి (విలేజ్ & మండలం) ప.గో జిల్లా, (R5).
6. గుమ్మళ్ళ వీరవాణి, భర్త రామకృష్ణ, 35 సం॥లు, డోరు నెం. 17-60, ఎల్ బి ప్రసాద్, ఐ హాస్పటల్ స్ట్రీట్, అత్తిలి (విలేజ్ & మండలం) ప.గో జిల్లా, (R6).
7. మేడపాటి నరేంద్రరెడ్డి తండ్రి నాట్ నౌన్, 45 సం॥లు డోరు నెం.8-10, అభిరుచి రెస్టారెంట్ స్ట్రీట్, తన్మయి క్లాత్ షోరూమ్, అత్తిలి (విలేజ్ & మండలం) ప.గో జిల్లా, (R7).
8. కర్రి రామకృష్ణారెడ్డి తండ్రి. నాట్‌నౌన్, 42. సం॥లు, డోరునెం.15-36, మల్లిపూడి గ్రామం, పెనుమంట్ర మండలం, ప.గో.జిల్లా (R8).
9. గుమ్మడి అరుణశ్రీ, భర్త ఆంజనేయులు, 45 సం॥లు, డోరు నెం.2-90, వరిఘేడు గ్రామం. అత్తిలి మండలం, ప.గో.జిల్లా, (R9).
10. మిద్దే విజయ నిర్మల, భర్త రాంబాబు, 40 సం॥లు, డోరు నెం.14-101, గౌడవీధి, అత్తిలి (విలేజ్ & మండలం) ప.గో జిల్లా, (R10).
11. దొడ్డా సోమసుందరరావు, తండ్రి సత్యనారాయణ. 55 సం॥లు డోరునెం.10-8రు. శివాలయం దగ్గర, చింతలమోరి గ్రామం, మల్కిపురం మండలం, తూ.గో.జిల్లా (R11).
12.కోటిపల్లి దానమ్మ, భర్త తాతయ్య, స్త్రీ 50 సం॥లు, డోరునెం.3-83, ఊరదాళ్లపాలెం గ్రామం, అత్తిలి మండలం, ప.గో.జిల్లా. (R12).
13.షేక్ నజీరుద్దీన్ తండ్రి నాట్‌నౌన్, పురుషుడు, 62 సం॥లు, డోరునెం.4-178, అడ్డగర్ల వారి వీధి, అత్తిలి (విలేజ్ & మండలం) ప.గో జిల్లా, (R13).
14.దొంగా లక్ష్మి దుర్గ, భర్త ధర్మారావు, స్త్రీ. 35 సం॥లు డోరు.నెం.3-62. రామాలయం వీధి, కంచుమర్రు గ్రామం, అత్తిలి మండలం, ప.గో.జిల్లా (R14).
15.సత్తి చంద్రవేణి, భర్త ఎస్.పి.రెడ్డి, స్త్రీ. 54 సం॥లు, డోరు.నెం.5-4/1, హైస్కూల్ రోడ్ ఎదురుగా, ఆరవల్లి గ్రామం, అత్తిలి మండలం, ప.గో.జిల్లా (R15).
16.చిట్టాల నాగమణి, భర్త యుగంధర్, స్త్రీ, డోరు నెం.14-169, అడ్డగర్ల వారి వీధి, అత్తిలి (విలేజ్ & మండలం) ప.గో జిల్లా, (R16).
17. ఆకుల సత్యనారాయణ, తండ్రి నరసింహారావు, పురుషుడు 54 సం॥లు, డోరునెం.15-75, అందే సత్యనారాయణ అపార్ట్‌మెంట్, తాడేపల్లిగూడెం రోడ్, అత్తిలి (విలేజ్ & మండలం) ప.గో జిల్లా, (R17).
18. చిట్టాల సాయి సుభాషిణి, భర్త జయకృష్ణ స్త్రీ. 21 సం॥లు, డోరు.నెం.14-170, అడ్డగర్ల వారి వీధి, అత్తిలి (విలేజ్ & మండలం) ప.గో జిల్లా, (R18).
19. చిట్టాల పార్వతి. భర్త పద్మారావు, స్త్రీ. 55 సం॥లు, డోరు నెం. 3-60, రాజీవ్ గాంధీ బొమ్మ దగ్గర, తణుకు రోడ్, కె.ఎస్ గట్టు గ్రామం, అత్తిలి మండలం ప.గోజిల్లా (R19)
20. చిక్కాల వీర విమల భర్త నాగ వెంకట దుర్గాప్రసాద్, స్త్రీ. 24 సం॥లు, డోరు నెం.2-202, రావివారి వీధి, అంతర్వేది గ్రామం, సఖినేటిపల్లి మండలం, కోనసీమ జిల్లా (R20)
21. దాయం మహాలక్ష్మి భర్త రామారావు స్త్రీ, డోరు.నెం.5-61, కానూరు గ్రామం, పెదవలి మండలం, తూ.గో.జిల్లా. (R21)
22.ఆకుల వెంకటరమణ, తండ్రి సత్యనారాయణ, పురుషుడు, 40 సం॥లు, డోరు.నెం. 15-75. గిఫ్ట్ షాపు, ఆకుల కాంప్లెక్స్,టిడిపి ఆఫీస్ ప్రక్కన, అత్తిలి (విలేజ్ & మండలం) ప.గో జిల్లా, (R22).
23.పోదూరి రామ లక్ష్మణ ప్రసాద్, తండ్రి లక్ష్మణరావు, పురుషుడు, 35 సం॥లు, డోరు.నెం.11-64/2, రామాలయం దగ్గర, ఇరగవరం గ్రామం, ఇరగవరం మండలం, ప.గో.జిల్లా. (R23).
24. అఫీషియల్ రిసీవర్, ఏలూరు, ఏలూరు జిల్లా (ప.గో.జిల్లా) (R24).

యీ నోటీసు ద్వారా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, పై నెంబరు గ్రంథములోని పిటీషనర్స్ పిటీషన్ దాఖలా రెస్పాండెంట్స్‌పై ఇన్సోల్వెంట్స్‌గా డిక్లేర్ చేయమని డెటార్ ఐ.పి. శ్రీకోర్టు వారి ఎదుట పై నెంబరు వ్యాజ్యము దాఖలు చేసియున్నారు అందుపై ఎట్టి అభ్యంతరములు గాని, ఆక్షేపణములు గాని ఉన్న యెడల **ది.30-08-2024**వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ, న్యాయవాది ద్వారా గానీ తెలియ పర్చగలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// By Order//
తణుకు **కొయ్యల విజయ్ కుమార్**
తేది.18-8-24 **అంగజాల అజయ్‌కుమార్**
న్యాయవాదులు, తణుకు.
సెల్.9618421331, 8498921331

ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక

44వ వార్షికోత్సవ ప్రత్యేక అనుబంధం

పశ్చిమగోదావరి జిల్లా



ప్రజాశక్తి దిపపత్రిక దాదాపు నాలుగున్నర దశాబ్దాలు పూర్తి చేసుకుని 44వ వార్షికోత్సవ ఘట్టంలోకి ప్రవేశించింది. అక్షరాక్షర దీక్షగా/ఆశయాలే రక్షగా/నడచి వచ్చిన దారులు/గడిచిపోయిన రోజులు... ఈ సందర్భంలో కళ్ల ముందు కదలాడతాయి. దానితో సన్నిహిత సంబంధం భాగస్వామ్యం ఉన్న వారికి పత్రిక చరిత్ర, పెరుగుదల కళ్ల ముందు కదలాడతాయి.

అక్షర ప్రస్థానం

తెలుగులో పత్రికలు ప్రధానంగా సంఘ సంస్కరణలు, స్వాతంత్ర పోరాటం, వామపక్ష ఉద్యమాలు అన్న మూడు నేపథ్యాల్లో తొలి అడుగులు వేశాయి. 1942లో ప్రజాశక్తి వారపత్రికగా ప్రారంభమైంది. ఆ విధంగా చూస్తే ఇది 82వ వార్షికోత్సవం కూడా. ఫాసిస్టు యుద్ధాన్ని ఖండించడంలోను, ప్రగతిశీల భావాలను వ్యాపింప చేయడంలోనూ నాటి ప్రజాశక్తి కీలక పాత్ర వహించింది. 1945లో దినపత్రికగా మారింది. సుందరయ్య, కంభంపాటి, మద్దుకూరి వంటి వారి కృషి ఇందులో ఉంది. శ్రీశ్రీ, కొడవటిగంటి కుటుంబరావు, ఉప్పల లక్ష్మణరావు వంటి సుప్రసిద్ధుల రచనలు దానిలో వచ్చేవి. 1946లో ప్రారంభమైన సాయుధ తెలంగాణ రైతాంగ పోరాటానికి ప్రజాశక్తి వాణిగా పనిచేసింది. ప్రభుత్వం 1948లో విజయవాడలోని ప్రజాశక్తి నగర్‌పై దాడి చేసి, విధ్వంసానికి పాల్పడింది. నిజాం నవాబు కూడా హైదరాబాద్ సంస్థానంలో నిషేధించాడు. నూతన స్వాతంత్రం, రాష్ట్రాల ఏర్పాటు, ఎన్నికలు తదితర పరిణామాల మధ్య మళ్లీ 1951లో వారపత్రికగా పున:ప్రారంభమైంది. కొన్నాళ్ళ తర్వాత దినపత్రికగా మారి విశాలాంధ్ర పేరుతో పున:ప్రారంభమైంది. మద్దుకూరి చంద్రం, మోటూరు హనుమంతరావు తదితరులు దాని సంపాదకులుగా ప్రసిద్ధులు. ప్రజాశక్తి 1968లో వారపత్రికగా, ఆపై 1981 ఆగస్టు ఒకటో తేదీన దినపత్రికగా అవతరించింది. చాలా మంది ఈ పత్రిక నడవటం కష్టమని అనేవారు. కాని సందేహాలను పటాపంచలు చేస్తూ అక్షరాయుధంగా పదునెక్కుతూ ప్రజాశక్తి ప్రస్థానం నడిచింది. అంకిత భావం గల నాయకత్వం సంపాదకులు, కార్మికులు, ఉద్యోగ సిబ్బంది సేవలు, ఉద్యమాభిమానులు పత్రిక శ్రేయోభిలాషుల అండదండలు దాన్ని నిలబెట్టాయి.

రాజకీయ పరిస్థితులు ఎన్ని విధాలుగా మారి ఎన్ని సవాళు వచ్చినా కర్తవ్య నిర్వహణకు చైతన్య ప్రేరణకూ అంకితం కావడంలోనే ప్రజాశక్తి విశిష్టత ఉంది. ప్రజాశక్తి ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం వేదికగా నిలిచింది. నిలుస్తోంది. ప్రత్యామ్నాయ జర్నలిజానికి ప్రతిరూపమైంది.

ప్రస్తుతం దేశం, రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల్లో ప్రజాస్వామ్య ఉద్యమాలకు ప్రజల శ్రేయస్సుకు ప్రజాశక్తి మరింత విస్తృతం కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

దాతృత్వానికి నిదర్శనం రామరాజు

రూ.కోటితో దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ సేవలు

ప్రజాశక్తి - కాళ్ల

"దేశమును ప్రేమించుమన్నా మంచి అన్నది పెంచుమన్నా కొంత లాభం కొంత మానుకొని పొరుగువారికి సాయపడవోయి" ఆనాటి కవి గురజాడ మాటలకు మూర్తిభవించిన రూపం దాట్ల వెంకట రామరాజు జీవన మార్గం. ఔదార్యం, దాతృత్వంతో సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నారు కాళ్లకూరు గ్రామానికి దాట్ల వెంకట రామరాజు. ఆయన హైదరాబాద్ రెడ్డి ల్యాబ్స్‌లో ల్యాబ్ అసిస్టెంట్‌గా సుమారు 20 ఏళ్లు పని చేశారు. స్వచ్ఛంద ఉద్యోగ విరమణ (వాలంట్రీ రిటైర్‌మెంట్) చేశారు. ఆ తర్వాత విష్ణుప్రియా సొల్యూషన్ ట్రేడింగ్ కంపెనీ ఏర్పాటు చేసి వ్యాపారం రీత్యా హైదరాబాద్ కూకట్‌పల్లిలో స్థిరపడ్డారు. హైదరాబాద్, వైజాగ్, చెన్నై, బెంగుళూరు పట్టణాల్లో విష్ణుప్రియా సొల్యూషన్ ట్రేడింగ్ కంపెనీ నిర్వహిస్తూ కృషి, అంకితభావంతో ఉన్నత స్థాయికి ఎదిగారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తెకు వివాహం చేశారు. చిన్నకుమార్తె దాట్ల శ్రీదేవి ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన తల్లి వరలక్ష్మి అనారోగ్యంతో 2019లో మృతి చెందారు. కాళ్లకూరు గ్రామంలో ఆయన తల్లి వరలక్ష్మిని దహనం చేయడానికి మోక్షధామం చేరుకున్నారు. అదే సమయంలో రెండు గంటలపాటు జోరు వర్షం కురిసింది. మోక్షధామం లోతట్టుగా ఉండడంతో వర్షపు నీటితో మునిగిపోయింది. దహనం చేయడానికి అనేక అవస్థలు పడాల్సి వచ్చింది. గ్రామంలో ఎంతోమంది ఉన్నత స్థితిలో ఉన్నా మోక్షధామం పరిస్థితి చూసి రామరాజు మనసు బాధించింది. రామరాజుకు మోక్షధామాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచన వచ్చింది. రెండో కుమార్తె దాట్ల శ్రీదేవి ఇంటర్ ఫస్టియర్ చదువుతుండగా 2021 ఫిబ్రవరిలో అపార్ట్‌మెంట్‌పై తీగపై దుస్తులు వేస్తుండగా కాలు జారి కింద పడి అక్కడికక్కడే మృతి చెందారు. ఆమె పేరున దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్‌ను 2021 ఏప్రిల్‌లో ఏర్పాటు చేశారు. 2021 మే నుంచి దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ సేవలు ప్రారంభమయ్యాయి.



ఉచిత ఆర్ఒ వాటర్ ప్లాంట్


దాట్ల వెంకట రామరాజు

కాళ్లకూరు మేజర్ పంచాయతీలో సొంత గ్రామానికి సేవ చేయాలనే ఉద్దేశంతో, గ్రామస్తులకు మంచి కార్యక్రమాలు చేయాలనే దృక్పథంతో పని చేస్తున్నారు. తన కుమార్తె మృతి చెందడంతో 2021లో దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి కాళ్లకూరు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, పలు సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు గ్రామంలో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నారు.

కోటి రూపాయలతో ట్రస్ట్ ద్వారా సేవలు

రామరాజు దాతృత్వం, దైవభక్తి, ఆధ్యాత్మిక చింతన కలవారని గ్రామస్తులు అంటున్నారు. చెమటోడ్చి సంపాదించిన సొమ్ములో కొంత భాగం గ్రామం కోసం, సమాజం కోసం ఖర్చు చేస్తున్నారు. అన్నదానం, పేద ప్రజలకు నిత్యావసర సరుకులు, ఆర్థిక సాయం, వివిధ అభివృద్ధి పనులు దాదాపు కోటి రూపాయలతో చేశారు. తన వంతుగా సాయం చేస్తూ అందరి చేత శభాష్ అనిపించుకుంటున్నారు.

ప్రజల సేవే పరమావధి

స్వలాభం కోసం కాకుండా ప్రజా సేవే లక్ష్యంగా ట్రస్ట్ సేవలు అందించడం ద్వారా ఎంతో మంది పేదలకు మేలు చేసిన వారవుతున్నారు. ఒక్క విద్యారంగంలోనే కాకుండా ఆరోగ్య, సేవా కార్యక్రమాలు కూడా చేపట్టడం ద్వారా పేదలకు వైద్యసేవలు అందుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోనూ సేవా కార్యక్రమాలు పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయి. ప్రజల సేవే పరమావధిగా పనిచేస్తూ సేవలందిస్తున్నారు. గ్రామంలో పేద కుటుంబంలో ఎవరైనా మరణించినప్పుడు తన వంతుగా ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారు. దహన సంస్కారానికి ఆర్థిక సాయం అందిస్తున్నారు. దహన సంస్కారాలు చేయలేని స్థితిలో ఉన్న కుటుంబాలకు అందుకు ఏర్పాట్లు చేయించి దానికి సంబంధించిన ఆర్థికసాయం చేస్తున్నారు. పేద కుటుంబంలో జరిగే వివాహానికి రూ.ఐదు వేల ఆర్థిక సాయం అందిస్తున్నారు. గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నా అని భరోసా కల్పిస్తూ పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. దాతృత్వ, అన్నదాన కార్యక్రమాల్లో వెంకట రామరాజు వికలాంగులకు వీల్‌ఛైర్లు వంటి సేవలు అందిస్తున్నారు.

పలు అభివద్ధి పనులు

దాట్ల రామకృష్ణంరాజు, వరలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థంగా దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా మోక్షధామం, వెంకటేశ్వర-పద్మావతి మంచినీటి చెరువు అభివృద్ధి, పలు రేవుల నిర్మాణ పనులను ట్రస్ట్ అధినేత దాట్ల వెంకట రామరాజు ఆధ్వర్యంలో చేపట్టారు. గ్రామస్తులు విపత్కర సమయంలో కర్మకాండలు జరుపుకునేందుకు ట్రస్ట్ ద్వారా అవసరమైన మౌలిక వసతుల కల్పించారు. నాలుగు దహన గదుల షెడ్డులు, రెండు రేవులు, మూడు వైపులా ఇనుప వైరుతో పెన్సింగ్, ఆహ్లాదాన్ని ఇచ్చేలా మొక్కలను కూడా నాటారు. వాటన్నింటినీ ట్రస్టు ద్వారా సుమారు రూ.30 లక్షలతో చేపట్టారు. క్రిస్టియన్‌పేటకు వెళ్లే ప్రధాన రహదారిలో కల్వర్టుతో వంతెన అభివృద్ధి పనులు రూ.నాలుగు లక్షలు చేపట్టారు. ప్రతిభ కలిగిన విద్యార్థులకు, పేద ప్రజల దహన సంస్కారాలకు, పేదల వివాహానికి, కంటి ఆపరేషన్లకు ఆర్థికసాయం అందించారు. గ్రామంలో పేద ప్రజలకు ఆర్థిక సాయం అందించారు. గ్రామంలో పలు ప్రాంతాల్లో 150 సిమెంట్ బెంచీలను ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేశారు.

పలు పండుగలకు అన్నదానం

అన్నిదానాల్లో కెల్లా అన్నదానం మిన్న అన్న నానుడిని రామరాజు ..6లో

పచ్చని పల్లెటూరు ప్రాతళ్లమెరక

పల్లె ప్రగతితో మారిన గ్రామ రూపురేఖలు



ఒకే చోట ప్రభుత్వ భవనాల సముదాయం

ప్రజాశక్తి - కాళ్ల

పల్లెటూర్లు ఎంత అందంగా ఉండాలని అనుకుంటామో, ఆ ఊహల్లో కంటే అందంగా ప్రాతళ్లమెరక గ్రామాన్ని తీర్చిదిద్దారు శివవర్మ. స్థానిక మంచినీటి చెరువు, స్విమ్మింగ్ పూల్‌ను తలపిస్తూ పరిశుభ్రంగా ఉంటుంది. ప్రాతళ్లమెరక గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని రాష్ట్రంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసేందుకు గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌ను గ్రామానికి తీసుకొస్తానని ఉండి ఎంఎల్‌ఎ కనుమూరు రఘురామకృష్ణంరాజు ప్రకటించడం విశేషం.

28 ఏళ్ల నుంచి గ్రామాభివృద్ధికి కృషి

పుట్టిన ఊరిని అభివృద్ధి చేయడంలో శివవర్మకు ఎవరు సాటిరారు. సొంత నిధులు వెచ్చించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. గ్రామానికి చెందిన వేగిరాజు శివవర్మ. చదివింది ఇంజినీరింగ్. చేసేది వ్యాపారం.. వ్యాపకం జన్మభూమికి చేతనైన సాయం చేయడం. మానవసేవే.. మాధవసేవ అని భావించిన వేగిరాజు శివవర్మ తన సోదరి విజయలక్ష్మి మెమోరియల్ ట్రస్టును ఏర్పాటు చేసి 1996 నుంచి ప్రాతళ్లమెరక గ్రామాభివృద్ధికి 28 ఏళ్లుగా పాటుపడుతున్నారన్నారు. తాను పుట్టిన ఊరికి ఏదోకటి చేయాలనే లక్ష్యంతో ఆదాయంలో కొంత భాగాన్ని ఊరికి కేటాయిస్తున్నారు.



కంతేటి ఉష శ్రీనివాసరాజు, సర్పంచి, ప్రాతళ్లమెరక

పల్లె ప్రగతితో మిగతా పంచాయతీలకు ఆదర్శం

ఒకప్పుడు అనేక సమస్యలకు నిలయంగా ఉన్న ఆ ఊరు ప్రస్తుతం అన్ని రంగాల్లో దశలవారీగా అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది. మండలంలోనే మైనర్ గ్రామపంచాయతీ పల్లె ప్రగతితో మిగతా పంచాయతీలకు ఆదర్శంగా నిలుస్తుంది. ప్రస్తుతం రూ.4 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రభుత్వ నిధులు, వేగిరాజు శివవర్మ ఆర్థిక సహకారం ఉంది.

ఒకే చోట భవన సముదాయాలు

ప్రాతళ్లమెరక గ్రామంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్ భవన నిర్మాణాలు ఒకే చోట రూ.1.10 కోట్లతో చేపట్టాం. ప్రభుత్వ నిధులు రూ.79 లక్షలు, శివవర్మ ఆర్థిక సహకారం రూ.30 లక్షలతో ఈ భవనాల నిర్మాణం చేపట్టారు. మంచినీటి చెరువు చుట్టూ రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులు పంచాయతీ నిధులు రూ.5 లక్షలు, మండల పరిషత్ నిధులు రూ.5 లక్షలు, ఆర్‌డబ్ల్యుఎస్ నిధులు రూ.10 లక్షలు, శివవర్మ సహకారం రూ.20 లక్షలతో మొత్తం రూ.40 లక్షలతో ఈ పనులు చేపట్టారు. శిథిలావస్థకు చేరిన ఓవర్ హెడ్ ట్యాంక్ మరమ్మతులు రూ.2.50 లక్షలతో శివవర్మ ఆర్థిక సహకారంతో చేపట్టారు.

విజయలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా సేవలు

శివవర్మ తండ్రి వేగిరాజు సుబ్బరాజు జ్ఞాపకార్థంగా సుజల వాటర్ ప్లాంట్ నిర్మించారు. సోదరి పేరున విజయలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రజలకు రక్షిత నీరందించేందుకు ఫిల్టర్ బెడ్, చెరువుని అభివృద్ధి చేయడం, పైప్‌లైన్ నిర్మాణ పనులు చేపట్టారు. అదనపు ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులు రూ.20 లక్షలతో 40 వేల లీటర్ల కెపాసిటీ గల ట్యాంక్ నిర్మాణం చేపట్టారు. ప్రాతళ్లమెరక గ్రామానికి చెందిన కనుమూరి రామకృష్ణంరాజు, కనుమూరి గోపాలకృష్ణంరాజులు విరాళంగా ఇచ్చిన 50 సెంట్ల స్థలంలో గ్రామ సచివాలయం, హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాలు నిర్మించారు.

పలు విగ్రహాల ఏర్పాటు..

మంతెన సుందర రామరాజు, సూర్యకాంతమ్మ జ్ఞాపకార్థంగా కాంస్య విగ్రహ ఆవిష్కరణ, గౌతమ బుద్ధుడు, కాటన్ దొర, అంబేద్కర్, స్వామి వివేకానంద, పొట్టి శ్రీరాములు, అల్లూరి సీతారామరాజు, మహాత్మా గాంధీ విగ్రహాలు ఏర్పాటు చేశారు. కనుమూరి సూర్యనారాయణరాజు జ్ఞాపకార్థం 76 అడుగుల కాంస్య విగ్రహాన్ని, గ్రామ సచివాలయ భవనాన్ని, హెల్త్ క్లినిక్ భవనాన్ని, రైతు భరోసా కేంద్రాన్ని, రక్షిత మంచినీటి ట్యాంకు, రెండు ఫిల్టర్ బెడ్, సంపూ, పంపుహౌస్, కనుమూరి వెంకటనరసమ్మ వాటర్ ప్లాంట్‌ను నిర్మించారు. బస్‌సెంటర్, దాట్ల పద్మ సుందరి జ్ఞాపకార్థంగా సమావేశ మందిరాన్ని, ప్రభుత్వ ఉద్యోగులకు ప్లేగ్రౌండ్, క్యాంటీన్, చిన్నపేట ప్రాంతంలో ఏడున్నర సెంట్ల స్థలంలో బాలికల క్రీడా ప్రాంగణం, 20 సెంట్ల స్థలంలో బాలుర క్రీడా ప్రాంగణం, పల్లిపాలెం ప్రాంతంలో 65 సెంట్ల స్థలంలో క్రీడా ప్రాంగణం, పెద్ద పేటలో 65 సెంట్ల స్థలంలో క్రీడా ప్రాంగణాలు కేటాయించారు.

చెరువు చుట్టూ పచ్చదనం..

మంచినీటి చెరువు చుట్టూ వివిధ రకాల క్రోటన్ మొక్కలు శివవర్మ ఆర్థిక సహకారంతో నాటారు. మంచినీటి చెరువు చుట్టూ, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాల్లో, క్రీడా ప్రాంగణాల్లో పచ్చని మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న పొదలు, పిచ్చి మొక్కలు తొలగించడంతో రోడ్లు విశాలంగా మారాయి. వీధుల్లో సీసీరోడ్లు, ఇంటింటికీ తాగునీరు సరఫరా, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, మొక్కలకు నీరందించేందుకు నీటి ట్యాంకర్ ఇలా సకల సౌకర్యాలతో పంచాయతీ ప్రగతి బాటన ..6లో

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు

అత్యుత్తమ విద్యాబోధన

నాడు-నేడు నిధులు, దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు ఏర్పడ్డాయి. దీంతో పాఠశాలల రూపురేఖలు మారాయి. మండలంలో పలు ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల అభివృద్ధి, విద్యా ప్రగతి గురించి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల మాటల్లోనే తెలుసుకుందాం.

ప్రజాశక్తి - కాళ్ల

పాఠశాలలో మౌలిక సదుపాయాలు..

అడ్డాల వెంకట సుబ్బరాజు, ప్రధానోపాధ్యాయులు, సీసలి స్పెషల్ ప్రాథమిక పాఠశాల

నాడు-నేడు రెండో విడతలో నిధులు రూ.18.96 లక్షల వ్యయంతో సీసలి స్పెషల్ ప్రాథమిక పాఠశాల రూపురేఖలు మారాయి. ఈ నిధులతో పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా మెరుగైన విద్య అందించే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. మరుగుదొడ్లు, తాగునీరు, ఎలక్ట్రికల్ పనులు, ఇంగ్లీష్ ల్యాబ్, గ్రీన్ బోర్డ్, ఫర్నీచర్ తదితరాలు పూర్తయ్యాయి. పెయింటింగ్ పూర్తి కావాల్సి ఉంది.

కృత్యాతార బోధన..

వి.గణేష్, మాలవానితిప్ప మెయిన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు

కృత్యాతార బోధనతో నాణ్యమైన విద్య అందుతుంది. తద్వారా గుణాత్మక ఫలితాలు సాధించొచ్చు. అంతిమంగా విద్యార్థి సమున్నత లక్ష్యంతో ముందడుగు వేసేలా బోధనోపకరణాలను తయారుచేసి బోధిస్తున్నాం.

విద్యార్థులకు మెరుగైన వసతులు..

పి.వెంకట రామరాజు, ప్రధానోపాధ్యాయుడు, దొడ్డనపూడి ప్రాథమిక ఆదర్శ పాఠశాల

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు నాడు-నేడు నిధులతో అభివృద్ధి పనులు చేపట్టాం. పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్లు, పాఠశాల ఆధునికీకరణ పనులు రూ.15 లక్షలతో చేపట్టాం. ఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ.5.96 లక్షలతో ప్రహరీ నిర్మాణ పనులు చేపట్టాం. గ్రామ సర్పంచి కొల్లి సుబ్బారావు ఆర్థిక సహకారంతో పాఠశాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాం. ప్రస్తుతం 65 మంది విద్యార్థులు ఉన్నారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యం..

కె.రామ్మూర్తిరాజు, ప్రధానోపాధ్యాయుడు, ప్రాతాళ్లమెరక ప్రాథమిక పాఠశాల

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. నాడు-నేడు కింద రూ.10.50 లక్షల నిధులతో పాఠశాల అభివృద్ధి పనులు చేపట్టాం. ఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ4.20 లక్షలతో ప్రహరీ నిర్మాణ పనులు చేపట్టాం. పాఠశాల భవనాలు వివిధ రంగులతో అందంగా తీర్చిదిద్దాం. పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు కృషి చేస్తున్నాం.

విద్యార్థులకు ఉత్తమ విద్యాబోధన..

పి.మోహన్‌రావు, బొండాడ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు

ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల బోధన, పక్కా భవనం ఏర్పాటు, ఉత్తమ ఉపాధ్యాయులచే విద్యాబోధనతో అవి దినాదినాభివృద్ధి చెందుతున్నాయి. నాడు-నేడు మొదటి విడత నిధులు రూ.32.64 లక్షలు మంజూరయ్యాయి. వంద బెంచీలు 20 ఫ్యాన్లు కాంపౌండ్ వాల్, వివిధ మౌలిక మౌలిక సదుపాయాలు కల్పించాం. నాడు-నేడు రెండో విడత నిధులు రూ.71.51 లక్షలు మంజూరు చేయగా రూ.26.05 లక్షలు విడుదలయ్యాయి. వాటిలో రూ.19.27 లక్షలు ఖర్చు చేశాం. రెండు అదనపు తరగతి గదుల నిర్మాణం జరుగుతోంది.

విద్యార్థులకు సామగ్రి..

ఎస్‌వి.అప్పలనాయుడు, ప్రధానోపాధ్యాయులు, జువ్వలపాలెం మెయిన్ ప్రాథమిక పాఠశాల

మా పాఠశాలలో గోకరాజు విశ్వనాథరాజు (నాగరాజు) దాత ఆర్థిక సహకారంతో విద్యార్థులకు సామగ్రి అందించారు. రూ.15 వేలు విలువైన విద్యా సామగ్రిని గోకరాజు సుందరమ్మ పేరుతో వారి కుమారుడు గోకరాజు విశ్వనాథరాజు (నాగరాజు) సొంత నిధులు వెచ్చించి పుస్తకాలు, పెన్నులు, బలపాలు, పెన్సిళ్లను అందజేశారు.

విద్యార్థులకు మెరుగైన వసతులు..

కె.నిర్మలాదేవి, ప్రధానోపాధ్యాయులు, కోపల్లె హైస్కూల్

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు మొదటి విడత నాడు-నేడు నిధులు రూ.22 లక్షలు మంజూరయ్యాయి. తాగునీరు, మరుగుదొడ్లు, పాఠశాల ఆధునికీకరణ పనులు రూ.18 లక్షలతో చేపట్టాం. రెండోవిడత నాడు-నేడు నిధులు రూ.36 లక్షలు మూడు అదనపు తరగతి గదుల నిర్మాణానికి మంజూరయ్యాయి. ఆ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఎన్ఎంఎంఎస్ మెరిట్ స్కాలర్‌షిప్ కోసం పాలెం నిహారిక, యడ్ల ధనలక్ష్మి ఎంపికయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. 23 మంది ఉపాధ్యాయులతో విద్యాబోధన సాగుతోంది. 570 మంది విద్యార్థులు విద్య అభ్యశిస్తున్నారు. శిథిలావస్థకు చేరిన పాఠశాల భవన నిర్మాణ పనులకు పూర్వ విద్యార్థులు తమవంతు సహకారం అందిస్తామని ముందుకొచ్చారు.

ఆహ్లాదకరంగా పాఠశాల వాతావరణం..

జె.సీతారామ్మూర్తి, ప్రధానోపాధ్యాయుడు, కలవపూడి హైస్కూల్

నాడు-నేడు నిధులు మొదటి విడతలో రూ.30 లక్షలతో పాఠశాల అభివృద్ధి పనులు పూర్తయ్యాయి. కార్పొరేట్ పాఠశాల తరహాలో అన్ని హంగులతో ఆహ్లాదకరంగా పాఠశాల ఉంది. వేటుకూరి వెంకట సుబ్బరాజు కుమారుల ఆర్థిక సహకారం రూ.4 లక్షలతో హైస్కూల్ ముఖద్వార నిర్మాణం జరిగింది. జయలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ అధినేత వేగిరాజు శివవర్మ రూ.12 లక్షల ఆర్థిక సహకారంతో భోజనశాల నిర్మాణం చేయించారు. నాడు-నేడు రెండో విడతలో రూ.1.74 లక్షలతో ఫర్నీచర్ సౌకర్యం కల్పించాం. ఐఎఫ్‌బి ప్యానెల్స్ విద్యార్థులకు సౌకర్యంగా ఏర్పాటు చేశాం. ఎంఎల్ఎ మంతెన రామరాజు, ఆయన సోదరుడు మంతెన పెద్ద నరసింహరాజు రూ.10 లక్షల ఆర్థిక సహకారంతో సభావేదిక నిర్మాణ పనులు పూర్తయ్యాయి. పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు, దాతలు సహకరిస్తున్నారు.



అంకితభావంతో విద్యాబోధన..

బొర్రా రామకృష్ణ, ప్రధానోపాధ్యాయుడు, కాళ్లకూరు ప్రాథమికోన్నత పాఠశాల

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు అంకితభావంతో విద్యా బోధన సాగిస్తున్నారు. మొదటి విడత నాడు-నేడు నిధులు రూ.24 లక్షల నిధులతో పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాం. పేరెంట్స్ కమిటీ భాగస్వామ్యంతో పనుల నిర్వహణ సాగింది. రెండు అదనపు తరగతి గదుల నిర్మాణానికి నాడు-నేడు రెండో విడత నిధులు రూ.24 లక్షలతో పనులు దాదాపు పూర్తయ్యాయి. ప్రత్యేక శ్రద్ధతో కిచెన్ గార్డెన్ నిర్వహిస్తున్నాం.

వసతుల కల్పనకు కృషి..

ఆర్.రవికుమార్, ప్రధానోపాధ్యాయుడు, మోడీ ఆదర్శ ప్రాథమిక పాఠశాల

నాడు-నేడు నిధులతో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి జరిగింది. నాడు-నేడు రెండో విడతలో రూ.23.91 లక్షల నిధులు మంజూరయ్యాయి. తొమ్మిది లక్షల 26,483 రూపాయలతో పాఠశాలకు అవసరమైన వసతులు కల్పించాం. ఈ పనులతో పాఠశాల రూపురేఖలు మారాయి.

నాణ్యమైన విద్యాబోధనే లక్ష్యం..

పి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయుడు, జక్కరం స్పెషల్ ప్రాథమిక పాఠశాల

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు దాతల సహకారంతో పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దాం. నాడు-నేడు రెండో విడతలో రూ.12 లక్షలు విలువైన పనులు పూర్తయ్యాయి. తమ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి బోధనోపకరణాలతో బోధన చేస్తున్నాం. నిరంతరం విద్యార్థులను క్రమశిక్షణతో ఉంచి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేస్తున్నాం.

గుణాత్మక విద్య..

బివి.రామరాజు, పెదఅమిరం స్పెషల్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు

విద్యార్థులకు గుణాత్మక విద్య అందించడంతోపాటు పరిశుభ్రత పాటించేలా, పచ్చదనం ఉండేలా కృషి చేస్తున్నాం. దాతల సహకారంతో ప్రతియేటా విద్యార్థులకు విద్యా సామగ్రి అందించేలా పని చేస్తున్నాం. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు పెంపొందించేందుకు కృషి చేస్తున్నాం.

సామర్థ్యాలను పెంచడమే లక్ష్యం..

వైవివిఎస్ఎస్.ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు, సీసలి మెయిన్ ప్రాథమిక పాఠశాల

బోధనలో విద్యార్థుల సామర్థ్యాలను పెంచడమే లక్ష్యంగా ప్రత్యేక చొరవ చూపిస్తున్నాం. ఉపాధ్యాయుల బోధన, విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను తరగతి గదిలో ప్రత్యక్షంగా పరిశీలిస్తున్నాం. విద్యార్థులకు పాఠ్య బోధన చేస్తూ పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు రూ.70 వేల ఆర్థిక సహకారంతో పాఠశాల చుట్టూ అల్యూమినియంతో ఫెన్సింగ్ ఏర్పాటు చేశాం. విద్యార్థులు చదువుతోనే లక్ష్యాలను చేరుకోవాలి.

విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంచాలి

రామకృష్ణంరాజు, ప్రధానోపాధ్యాయులు, ఏలూరుపాడు హైస్కూల్

ఉపాధ్యాయులు విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంచాలి. చదువుతోనే లక్ష్యాలు సాధ్యమవుతాయి. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు విధిగా నిర్వహించాలి.

గుణాత్మక విద్య అందించాలి..

పిట్టా ప్రభుదాస్, ప్రధానోపాధ్యాయులు, బొండాడపేట పాఠశాల

కాన్వెంట్ విద్యకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్యను అందించేందుకు కృషి చేస్తున్నాం. పాఠశాల అభివృద్ధికి నావంతు కషి చేస్తున్నా.

చదవడం, రాయడమే నైపుణ్యాలు..

బి.అనురాధ, సత్యనారాయణపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు

విద్యార్థుల్లో చదవడం, రాయడం తదితర అంశాల్లో నైపుణ్యం పెంపొందించేందుకు కృషి చేస్తున్నాం. విద్యకు అధిక ప్రాధాన్యతిస్తున్నాం.

అర్థమయ్యేలా బోధన..

పి.ఆదిత్య, బొండాడ మెయిన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు

విద్యార్థుల మనస్సులను హత్తుకునేలా బోధన చేస్తున్నాం. విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి అవసరమైన వారికి మరోసారి అర్థమయ్యేలా వివరిస్తున్నా.

గణనీయమైన మార్పు..

కె.వెంకట్రామన్, మేకలదిబ్బ పాఠశాల ప్రధానోపాధ్యాయులు

ప్రభుత్వ పాఠశాలల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి. గుణాత్మక ఫలితాలు రానున్నాయి. విద్యార్థులు నిత్యం పాఠశాలకు వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేందుకు కృషి చేస్తున్నాం.

మెరుగైన విద్యాబోధన లక్ష్యం..

కె.పవన్ కుమార్, ప్రధానోపాధ్యాయుడు

విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు కృషి చేస్తున్నా. నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు మరింత అభివృద్ధి చెందాయి. పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పించడానికి నాడు-నేడు రెండో విడత నిధులు రూ.11 లక్షలతో అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయి. ప్రహరీ నిర్మాణ పనులు, కిచెన్ షెడ్ మరమ్మతులు, ఆర్ఒ ప్లాంట్ ఇంగ్లీష్ ల్యాబ్, ఫర్నీచర్ సౌకర్యాల ఏర్పాటు అన్ని రకాల మౌలిక వసతులు వసతులు కల్పించి విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు కృషి చేస్తున్నాం. పాఠశాల భవనాలకు వివిధ రంగులతో అందంగా తీర్చిదిద్దాల్సి ఉంది.













దాతృత్వానికి నిదర్శనం రామరాజు

(2వ పేజీ నుంచి)

గుర్తుంచుకుని సంక్రాంతి, శివరాత్రి, మేరీమాత ఉత్సవాలు, వినాయక చవితి పండుగలకు తమకు తోచిన రీతిలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మేరీమాత గ్రౌండ్‌ను అభివృద్ధి చేసి మేరీమాత ఉత్సవం సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు దాట్ల వెంకటరామరాజు ఆధ్వర్యంలో వేలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో పార్వతి సమేత భీమేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి సందర్భంగా ట్రస్టు ద్వారా వేలాదిమందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా భక్తాంజనేయ స్వామి ఆలయం వద్ద యాత్రికులకు పానకం, ప్రసాద వితరణ అందించారు. గ్రామంలో ప్రతి ఇంటికీ పానకం, చక్కెరపొంగలి, పులిహోర అందించారు. కాళ్లకూరు గ్రామంలో సగర్ల పేటలో వినాయక చవితి సందర్భంగా దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.

వేసవిలో మజ్జిగ చలివేంద్రం

వేసవిలో మజ్జిగ తాగటం ఎంతో ఆరోగ్యమని కాళ్లకూరు గ్రామంలో దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. మే, జూన్ నెలలో మజ్జిగ చలివేంద్రం నిర్వహించారు.

గౌరవ డాక్టరేట్

దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలను బెంగుళూరు కు చెందిన ఆసియా వేదిక్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ గుర్తించింది. ఆ విశిష్ట సేవలకు గుర్తుగా బెంగుళూరుకు చెందిన ఆసియా వేదిక్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ నుంచి 2023 ఏప్రిల్‌లో గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నారు. ట్రస్టు ద్వారా పేద ప్రజలకు, పేద విద్యార్థులకు ఆర్థిక సహకారం, ప్రతి వేసవిలో చలివేంద్రం, మోక్షధామంలో వివిధ అభివృద్ధి, వివిధ సేవలు చేసినందుకు ఈ డాక్టరేట్ వరించింది.

25 ఏళ్ల తర్వాత చెరువు అభివృద్ధి

గ్రామంలో కాళ్లకూరు వెంకటేశ్వరస్వామి-పద్మావతి మంచినీటి చెరువు అభివృద్ధి పనులను 25 ఏళ్ల తర్వాత సుమారు రూ.13 లక్షలతో చేపట్టారు. చెరువులో పూడిక తీత పనులను, మూడు రేవులను, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు పివిఎల్.నరసింహరాజు ప్రారంభించారు. దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న సమారాధన నిర్వహించారు.

ఉచిత ఆర్ఓ వాటర్ ప్లాంట్

కాళ్లకూరు గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి నెల నుంచి గ్రామ ప్రజలకు నీటిని సరఫరా చేస్తున్నారు. 1200 మంచినీటి క్యాన్లు ఉచితంగా అందించి ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళల్లో ఇంటికి నీటిని అందిస్తున్నారు.

భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు

దాట్ల వెంకట రామరాజు, శ్రీదేవి ట్రస్ట్ అధినేత, కాళ్లకూరు

సమాజం పట్ల చాలా శ్రద్ధ కలిగి ఉన్నాను. నా సంపాదనలో కొంతమేరకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ఎంతో మానసిక సంతృప్తినిస్తుంది. నేటి తరంలో తండ్రి కుమార్తెల ప్రేమానురాగాలు ఈ విధంగా ఉండాలి. దేవుడు దయ, కృప, కటాక్షంతో దాట్ల శ్రీదేవి జ్ఞాపకార్థంగా ఇంకా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాను. ఇప్పటివరకు కోటి రూపాయల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు, వివిధ పండుగలకు అన్న దానం చేయడం, పేద విద్యార్థులకు ఆర్థిక సాయం, కంటి వైద్యం కోసం ఆర్థిక సాయం చేస్తున్నాను. ప్రతి సంక్రాంతి పండుగ సందర్భంగా 50 నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తాను.

పచ్చని పల్లెటూరు ప్రాతళ్లమెరక

(3వ పేజీ నుంచి)

పయనిస్తుంది. కడియపులంక నుంచి మొక్కలను దిగుమతి చేసుకొని ప్రభుత్వ భవనాలు, క్రీడా మైదానాలు, పార్కుల వద్ద వివిధ మొక్కలు నాటారు. వాటి సంరక్షణకు ప్రహరీ నిర్మించారు.







విజయలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ వేగిరాజు శివవర్మ సహకారంతో కడియపు లంక నుంచి పెద్ద సైజు మొక్కలను దిగుమతి చేసుకొని గ్రామంలో పలు మొక్కలు నాటారు. సోదరి పేరున విజయలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి భవనాన్ని నిర్మించారు. గురువు పేరున కెవికె.రాజు జ్ఞాపకార్థంగా కెవికె.రాజు విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌ను 1997లో నిర్మించారు.

గ్రంథాలయం, హోమియో ఆసుపత్రి, పూజా మండపం, విజయలక్ష్మి మెమోరియల్ సొసైటీ భవనం నిర్మించారు. 2007లో సంపూర్ణ శాశ్వత గృహనిర్మాణ పథకం ద్వారా 300 గృహాలు నిర్మించారు. ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహకారం అందించారు. అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా గృహాలను ప్రారంభించారు. గ్రామంలో రూ.35 లక్షలతో శాశ్వత సిమెంట్ రహదారులు నిర్మించారు. ప్రజా వైద్యశాల, సీతారామాంజనేయస్వామి, కోదండ రామాలయం, సిఎస్ఐ చర్చి, విశ్వేశ్వర స్వామి ఆలయం, చర్చి నిర్మాణాలకు ఆర్థిక సహకారం అందించారు. ప్రతినెల 100 మంది వృద్ధులకు వృద్ధాప్య పింఛన్, పలువురికి ఆర్థిక సహకారం అందిస్తున్నారు. 120 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించారు.

శివవర్మ ఆర్థిక ప్రోత్సాహంతో గ్రామాభివృద్ధి..

కంతేటి ఉష శ్రీనివాసరాజు, సర్పంచి, ప్రాతళ్లమెరక

గ్రామంలో జరిగే ప్రతి అభివృద్ధి పనిలో వేగిరాజు శివవర్మ ఆర్థిక ప్రోత్సాహం ఉంది. దీంతో ప్రభుత్వ నిధులతో పాటు ఆయన ఆర్థిక సహకారం తోడవడంతో నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం గ్రామం ప్రగతి బాటలో పయనిస్తోంది.

ప్రగతి పథంలో.. పెదఅమిరం

సిమెంట్ డ్రెయిన్, రోడ్లకు మహర్దశ


పెదఅమిరంలో పరిశుభ్రంగా ఉన్న ప్రధాన రోడ్డు

ప్రజాశక్తి - కాళ్ల

గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్న గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా పెదఅమిరం గ్రామాభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు కావడంతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడానికి అటు అధికారులు.. ఇటు గ్రామ సర్పంచి గ్రామాభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారు. పెదఅమిరంలో పేరుకుపోయిన సమస్యలు దశలవారీగా పరిష్కారమయ్యాయి. దీంతో మిగిలిన పంచాయతీలకు పెదఅమిరం ఆదర్శంగా నిలుస్తోంది.

పెదఅమిరం గ్రామంలో రూ.20 కోట్లతో సిమెంటు రోడ్లు, సిమెంట్ డ్రెయిన్లు, ఫిల్టర్ బెడ్లు, అదనపు ఓవర్ హెడ్ ట్యాంకు మరమ్మతులు, వివిధ అభివద్ధి పనులు చేపట్టారు. దీంతో అభివృద్ధికి చిరునామాగా పెదఅమిరం మారింది. నిత్యం చెత్తసేకరణ, ప్రతి వీధిలో కలుపు మొక్కలు తొలగించడం, రోజూ శుభ్రం చేయడం, రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటడం, డంపింగ్ యార్డు నిర్మాణాలతో గ్రామం అంతా ఆహ్లాదకరంగా మారింది. ప్రతి వీధిలో సీసీ రోడ్డు, పంట, మురుగు కాల్వలు, పల్లె ప్రగతి'తో గ్రామ రూపురేఖలు మారిపోయాయి.

వేలాది మందికి ఉపాధి అవకాశాలు..

గ్రామంలో ఏడు వేల మంది జనాభా నివసిస్తున్నారు. ఇక్కడ వరి, ఆక్వా, ఆకుకూరలు, కూరగాయల పంటలను సాగు చేస్తున్నారు. ఇటీవల రియల్ ఎస్టేట్, చిన్నతరహా పరిశ్రమ, రొయ్యల కంపెనీలు, ధర్మాకోల్ ఫ్యాక్టరీలు, కార్ల షోరూమ్‌లు గ్రామ పరిధిలో నెలకొల్పారు. ఇక్కడ వేలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఏర్పడ్డాయి.

నిత్యం ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరించి డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. గ్రామ వీధుల్లో కలుపు మొక్కలు లేకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారు. గ్రామంలో మురుగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. గ్రామంలో మిగిలిన ప్రాంతాల్లో కూడా డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్నారు. దీంతో పల్లెంతా పరిశుభ్రంగా మారింది. ప్రతివీధిలో సీసీ రోడ్డు, మురుగు కాల్వలు నిర్మించడంతో స్వచ్ఛ గ్రామంగా మారింది. కంపోస్టు యార్డు అందుబాటులోకి వచ్చాయి.

సిమెంట్ డ్రెయిన్, రోడ్లకు మహర్దశ..

సిమెంట్ డ్రెయిన్లు, రోడ్ల నిర్మాణంతో గ్రామం సుందరంగా మారింది. త్వరితగతిన గ్రామం అభివృద్ధి చెందడంతో పల్లెజనం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో మెయిన్ రోడ్డు, గతంలో నిర్మించిన సిమెంట్ రోడ్డు ఇరుకుగా ఉన్నాయి. రూ.50 లక్షలతో నందమ్మ గుడి నుంచి అబ్బాయిచెరువు వరకూ 20 అడుగుల వెడల్పుతో మెయిన్ రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నారు.

పెదఅమిరాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దేందుకు దశలవారీగా పనులు చేపట్టారు. దీర్ఘకాలికంగా అభివృద్ధికి నోచుకోని వివిధ ప్రాంతాల్లో రూ.కోటి పంచాయతీ నిధులతో సిమెంట్ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులు చేపట్టారు. తడి, పొడి చెత్తను వేరుచేసి డంపింగ్ యార్డుకు తరలించి, కంపోస్టు షెడ్డులో వేసి సేంద్రియ ఎరువులు తయారు చేస్తున్నారు.

పెదఅమిరం పంచాయతీకి పురస్కారం..

పేదరికం లేని మెరుగైన జీవనోపాధి గ్రామ పంచాయతీ అనే అంశంపై పెదఅమిరం పంచాయతీ స్థిరమైన అభివద్ధి లక్ష్యాలను సాధించింది. ఉపాధి హామీ, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్, జీవనోపాధి - ఆదాయ అసమానత, పేదరికాన్ని పరిష్కరించడంలో, పేద, బలహీన అట్టడుగు వర్గాలకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడంలో పంచాయతీ కీలకంగా వ్యవహరిస్తోంది. ఉపాధి అవకాశాలు, సామాజిక రక్షణ, గృహాలు, ఆరోగ్యం, విద్యతో సహా ప్రాథమిక సేవలు పొందడం, పొదుపు, రుణాల కోసం వాతావరణాన్ని కల్పించడం వంటి విషయాల్లో పెదఅమిరం గ్రామ పంచాయతీ ప్రధానంగా ఉంది. ఈ పంచాయతీ గతేడాది ఉత్తమ పంచాయతీగా మండల స్థాయి అవార్డు సాధించింది. ప్రస్తుతం ఉండి ఎంఎల్ఎ కనుమూరు రఘురామకృష్ణంరాజు సహాయ సహకారాలతో గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కృత నిశ్చయంగా ఉన్నారు. పారిశుధ్య నిర్వహణలో పంచాయతీ సర్పంచి సోమేశ్వరరావు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, అధికారులు, సిబ్బంది తదితరులు ప్రత్యేక కృషి చేస్తున్నారు.


పెదఅమిరం గ్రామంలో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు

అభివృద్ధిలో దూసుకుపోతున్న గ్రామం..

డొక్కు సోమేశ్వరరావు, సర్పంచి పెదఅమిరం



ముందస్తు ప్రణాళికతో అభివృద్ధిలో గ్రామం దూసుకుపోతోంది. పల్లె ప్రగతి పనులతో గ్రామాలు అందంగా తయారయ్యాయి. గతంలో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కారమయ్యాయి. గ్రామస్తులు, ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేయడంతో పాటు గ్రామంలో 50 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. సీసీ కెమెరాలను పంచాయతీ కార్యాలయానికి అనుసంధానం చేశాం. మున్ముందు ప్రభుత్వ సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాం.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపొందిస్తాం

ఎంఇఒ - 2 వేంద్ర వెంకటేశ్వరరావు



ప్రజాశక్తి - కాళ్ల

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు కాళ్ల మండల విద్యాశాఖాధికారి-1 ఎ.రవీంద్రతో కలిసి సమన్వయంతో కృషి చేయనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి-2 వేంద్ర వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయన 'ప్రజాశక్తి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో తీసుకొచ్చిన మార్పుల ఫలితంగా ప్రభుత్వ ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాలల రూపురేఖల్లో మార్పులు వచ్చాయని, స్కూల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంప్రూవ్మెంట్‌తో ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు, కిచెన్ షెడ్లు, అదనపు తరగతి గదుల నిర్మాణం, తాగునీటి సదుపాయం, ఫర్నిచర్, ఎలక్ట్రిఫికేషన్ పాఠశాలలకు రంగులు వేయడం వల్ల కార్పొరేట్ పాఠశాలకు ఏ మాత్రం తీసిపోని విధంగా నేడు ప్రభుత్వ పాఠశాలలు ఆకర్షణీయంగా తయారయ్యాయన్నారు.

ప్రశ్న : బడి బాట పరిస్థితిపై మీ అభిప్రాయం?

సమాధానం : మండలంలో బడికి దూరంగా ఉంటున్న వారిని, బడి బయట చిన్నారులను గుర్తించి వారిని వివిధ పాఠశాలల్లో చేర్పించాం. గతంలో కన్నా ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వపాఠశాల్లో చేరికలు ఎక్కువగా ఉన్నాయి.

ప్రశ్న : టీచ్ టూల్ శిక్షణ ఎలా ఇచ్చారు?

సమాధానం : ఉపాధ్యాయులు ముందుగా బలోపేతమై, విద్యార్థులకు ఉత్తమ బోధన చేపట్టనున్నారు. శిక్షా సప్తాహ్‌లో భాగంగా వారం పాటు పాఠశాలల్లో వివిధ కార్యక్రమాలు విద్యాశాఖ చేపట్టింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి, ఫలితాల్లో ముందు ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రణాళికలపై త్వరలో అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మండలస్థాయి సమీక్ష సమావేశం నిర్వహిస్తాం. ఈనెల 8న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మేనేజ్మెంట్ కమిటీ(ఎస్ఎమ్‌సి) ఎన్నికలు నిర్వహించి సమావేశం నిర్వహించాం.

ప్రశ్న : పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

సమాధానం : పదోతరగతి విద్యార్థుల పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించేలా ఇప్పటి నుంచే ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేసి, వెనుకబడిన వారికి తగినట్లు బోధనలు చేసి ముందంజలో ఉండేలా చూస్తాం. ఈ విషయంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో పాటు మేము కూడా బాధ్యతగా వ్యవహరిస్తూ విద్యాశాఖ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లి విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు పెంచుతాం.

ప్రశ్న : ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగాయా?

సమాధానం : విద్యావ్యవస్థలో వచ్చిన మార్పులతో ప్రభుత్వ పాఠశాలల్లో ఏటా అడ్మిషన్ల సంఖ్య పెరుగుతున్నాయి. ప్రాథమిక పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య బాగా పెరిగింది.

ప్రశ్న : ప్రభుత్వ పాఠశాల విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

సమాధానం : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల, ఉపాధ్యాయ సంఘాల సహకారం తీసుకొని విద్యా ప్రమాణాల పెంపునకు కృషిచేస్తున్నాం.

ప్రశ్న : మధ్యాహ్న భోజనం అమలు తీరు ఎలా ఉంది?

సమాధానం : రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించేలా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం మండలంలో సమర్థవంతంగా అమలవుతోంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందిస్తూ, మధ్యాహ్న భోజన కార్మికులకు సకాలంలో జీతాలు, బిల్లులు అందేలా చూస్తున్నాం

ప్రశ్న : మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టారు, విద్యాశాఖలో ఎలాంటి మార్పులు ఉండాలని కోరుకుంటున్నారు?

సమాధానం: రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖలో తీసుకొచ్చిన మార్పులతో విద్యా ప్రమాణాలు బాగా పెరిగాయి. నేడు విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రభుత్వం తల్లికి వందనం, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం, మన బడి-మన భవిష్యత్తు, బాలికా రక్ష, అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారం మొదలగు పథకాలను అమలు చేస్తోంది. ప్రభుత్వం అందించే ఈ పథకాలను విద్యార్థులు వినియోగించుకుంటూ చక్కటి విద్యను అభ్యసించి, అత్యుత్తమ పౌరులుగా తయారు కావాలని ఆశిస్తున్నా.

'ప్రజాశక్తి'కే ప్రత్యేకం

2005 ఆగస్టులో ప్రజాశక్తి రజతోత్సవాలకు అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ హాజరయ్యారు. దేశ చరిత్రలో ఒక ప్రాంతీయ పత్రిక వార్షికోత్సవానికి ప్రధానమంత్రి హాజరు కావడం అదే ప్రథమం. నేటికీ ఆ ప్రత్యేకత ఏ పత్రికకూ లభించలేదు.

విభిన్న శీర్షికలు

2005 తర్వాత రాష్ట్రంలోని పలు టాబ్లాయిడ్లు రంగుల్లోకి వచ్చాయి. పేజీ మేకర్ నుంచి క్వార్క్‌లోకి మారింది. మెయిన్ 8 నుంచి 10 పేజీలకు, నేడు 12 పేజీలకు పెరిగింది. అందరు పాఠకులను ఆకట్టుకోవడానికి, ఇంటిల్లిపాదీ చదువుకోవడానికి 'జీవన' శీర్షికతో నాలుగు పేజీలు వస్తున్నాయి. జోష్, రూపాయి, డాక్టర్ స్పెషలిస్ట్, నివాసం, దీపిక, సైటెక్, అగ్రిప్లస్, జర్నీ, ఫోకస్ వంటి ప్రత్యేక శీర్షికలతో అన్ని వర్గాల పాఠకులనూ అమితంగా ఆకట్టుకుంటోంది. పత్రికను మరింత నాణ్యతగా తీసుకొచ్చేందుకు సిటిపి మిషన్లను వినియోగిస్తోంది. ఇలా అందుబాటులో ఉన్న నూతన టెక్నాలజీని వాడుకొని ప్రజాశక్తి ముందుకుపోతోంది.

ప్రజా జర్నలిజానికే ప్రతీక

పత్రిక అభిమానులు, శ్రేయోభిలాషులు ఉద్యమ బాధ్యతను ప్రత్యేక క్యాంపెయిన్లతో దాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తూనే ఉన్నారు. ఉన్న పరిమితులు నేరుగా చెపుతూనే నైపుణ్యం, సామర్థ్యం పెంచుకోవడానికి సదా కృషి చేస్తూ ప్రజాశక్తి ప్రస్థానం సాగిస్తోంది. ప్రత్యామ్నాయ ప్రజా జర్నలిజానికి ప్రతీకగా వెలుగొందుతోంది. ప్రతి అక్షరం ప్రజల పక్షం అని చాటుతోంది.